www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 136 | శుక్రవారం 5, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల :రూ.5.00









# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్ పర్యటన

## పలువురు కేంద్రమంత్రులతో భేటీ

## రాష్ట్ర సమస్యలపై ప్రస్తావన

2 లో..

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. అంతకుముందు కేంద్ర పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు..



# కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

- రాహుల్ సమక్షంలో కండువా కప్పిన ఖర్గే
- కాంగ్రెస్ అతిపెద్ద సెక్యులర్ పార్టీ అన్న షర్మిల
- పార్టీ ఆదేశిస్తే..అండమాన్ వెళ్లమన్నా వెళతా
- తండ్రి వైఎస్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటన
- రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కోరిక




ఎట్టకేలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, పలువురు నేతలు పాల్గొన్నారు.

వివరాలు 2 లో..



# అద్దెబస్సుల యాజమానులతో చర్చలు సఫలం

- నేటి నుంచి యధావిధిగా బస్సులు
- సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తాం
- ఆర్టీసీ ఎండి సజ్జనార్ వెల్లడి

వార్త 2లో

# కెసిఆర్‌కు జగన్ పరామర్శ

## ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రాక



హైదరాబాద్,

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను ఏపీ సీఎం వైఎస్ జగన్ గురువారం పరామర్శించారు. ప్రత్యేక విమానంలో తాడేపల్లి నుంచి బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం బంజారాహిల్స్ లోని నందినగర్ లో కేసీఆర్ నివాసానికి జగన్ చేరుకున్నారు. అక్కడ జగన్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం, కేసీఆర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కాగా, ఇటీవలే కేసీఆర్ తన ఫామ్‌హౌజ్ లో జారిపడడంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో ఆయనకు వైద్యులు హిప్ రీప్లేస్మెంట్ సర్జరీ చేశారు. అనంతరం కొద్ది రోజుల చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ను పరామర్శించిన అనంతరం సీఎం జగన్ లోటస్ పాండ్‌కు వెళ్ళారు.




# తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్

వార్త 2లో



# బిసిల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- వారికిచ్చే ఉచిత విద్యుత్ కొనసాగుతుంది
- ఇచ్చిన హామీల అమలకు కృషి చేయాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం

వార్త 2లో



# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

వార్త 2లో

# బిఆర్ఎస్ పార్టీకి నోటీసులు ఛానల్ తొలగించాలని ఆదేశాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ పార్టీ భవన్‌కు రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంలో టీ న్యూస్ ఛానల్ ద్వారా వ్యాపారం చేయడంపై నోటీసులు ఇచ్చారు. పార్టీ ఆఫీస్ నుంచి టీ న్యూస్ ఛానల్‌ను ఎప్పటిలోగా షిఫ్ట్ చేస్తారో వారంలోగా వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ భవన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డిని రెవెన్యూ అధికారులు నోటీసులో పేర్కొన్నారు. కాగా 2011 నుంచి టీ న్యూస్ ఛానల్‌ను యాజమాన్యం బీఆర్ఎస్ భవన్‌లోనే నిర్వహిస్తున్నారు.

# కాళేశ్వరంలో బిజెపి వాటా నిరూపించాలి

2లో

- సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదు
- అభయహస్తం దరఖాస్తుల పేరుతో టైమ్‌పాస్
- రాహుల్‌కు ప్రధాని ఛాన్స్ లేదన్న కిషన్ రెడ్డి



కాళేశ్వరంలో బీజేపీకి వాటా ఉందని చేసిన ఆరోపణలపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్‌కు దమ్ముంటే నిరూపించాలన్నారు. లంకెబిందెలు కోసమే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారా? అని ప్రశ్నించారు. కాళేశ్వం అవినీతి విషయంలో కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షిస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌కు తాను కాదు.. కాంగ్రెస్ పార్టీనే బినామీ అని అన్నారు.

# బిసిల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వారికిచ్చే ఉచిత విద్యుత్ కొనసాగుతుంది**

**ఇచ్చిన హామీల అమలకు కృషి చేయాలి**

**అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రజక, నాయి బ్రాహ్మణల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సెలూన్, లాండ్రీ, ధోబీఘాట్‌లకి విద్యుత్ అధికారులు కనెక్షన్ కట్ చేయరని, ఎవరు అధైర్యపడవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి లాండ్రీలు, ధోబీ ఘాట్‌లు, హెయిర్ కటింగ్ సెలూ న్‌లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆర్థికశాఖ బడ్జెట్‌ను విడుదల చేయాలని ఈ మేరకు మంత్రి కోరారు. ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమానుగతంగా తప్పకుండా అమలు చేస్తుందని హామీనిచ్చారు. ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగు ణంగా బీసీలకు విద్య, ఉపాధి అవకాశాల్లో కల్పనలో కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అధికారులను ఆదేశించారు. తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ పనితీరుని, ప్రస్తుతం ఉన్న గురుకుల విద్యాలయాలు, బీసీ కార్పొరేషన్ రుణాలు , ఆత్మగౌరభవనాలు, ఫెడరేషన్లకు సంబంధించిన అనేక విషయాలను ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు. సంక్షేమాన్ని ప్రజలకు అందించటం ఒక అదృష్టంగా భావించి అధికారులందరూ బీసీల సామగ్రాభివృద్ధి కోసం, నిరుపేద లైన బీసీ ప్రజల సంక్షేమనీ, వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం కోసం నిబద్ధతతో పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించడానికి అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు.

# తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. గురువారం రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామా చేయడంతో ఎన్నిక నిర్వహించడం అనివార్యమైంది. జనవరి 11 న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈనెల 18న నామినేషన్లకు చివరి రోజు. ఈనెల 22న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. జనవరి 29న ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక జరుగనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం కౌంటింగ్.. ఫలితం వెలువడనుంది. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం కాంగ్రెస్‌కు ఒకటి, బీఆర్ఎస్‌కు ఒకటి వచ్చే అవకాశం ఉంది.

# కాళేశ్వరలో బిజెపి వాటా నిరూపించాలి

**సిబిఐ విచారణ ఎందుకు కోరడం లేదు**

**అభయహస్తం దరఖాస్తుల పేరుతో టైమ్‌పాస్**

**రాహుల్‌కు ప్రధాని ఛాన్స్ లేదన్న కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరంలో బీజేపీకి వాటా ఉందని చేసిన ఆరోపణలపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్‌కు దమ్ముంటే నిరూపించాలన్నారు. లంకెబిందెలు కోసమే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారా? అని ప్రశ్నించారు. కాళేశ్వం అవినీతి విషయంలో కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రక్షిస్తోందని ఆరోపించారు. కేసీఆర్‌కు తాను కాదు.. కాంగ్రెస్ పార్టీనే బినామీ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బిచాణా ఎత్తివేస్తదని.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే అని అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఎందుకు కోరటం లేదని ప్రశ్నించారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే.. కాంగ్రెస్ నేతలు అహంకారంతో తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. అప్లికేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం టైమ్ పాస్ చేస్తోందని విమర్శించారు. అభయహస్తం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న దరఖాస్తులో ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దరఖాస్తులతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదనే విషయం తెలుసు.. అయినా రేషన్ కార్డు అడుతున్నారని మండిపడ్డారు. తలెంగాణ ఉద్యమకారులు ఎఫ్ఐఆర్ కాపీలు పెట్టాలా?.. ఉద్యమకారులు అరెస్టై జైలుకు వెళ్లిన వివరాలన్నీ ప్రభుత్వం దగ్గరనే ఉన్నాయి.. మళ్లీ ఎఫ్ఐఆర్ కాపీలు అడగడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఎలాంటి దరఖాస్తులు లేకుండా అర్హులైన లబ్దిదారులందరికీ పథకాలు అమలు చేయాలని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఏ విధంగా ఆదాయం సంపాదించారో ప్రతీ తెలంగాణ బిడ్డకు తెలుసన్నారు. ముఖ్యమంత్రి ప్రస్థానం ఎలా మెదలైందో.. తన ప్రస్థానం ఎలా మెదలైందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. సీఎం ఆదాయం ఎంతో.. తన ఆదాయం ఎంతో విచారణకు సిద్ధమని సవాల్ విసిరారు. కాళేశ్వరంపై పూర్తి వివరాలు ఎంపీ హోదాలో సీబీఐకు ఇస్తానన్న రేవంత్..సీఎంగా ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. తెలంగాణకు సీబీఐ రాకుండా కేసీఆర్ చట్టం చేశారని... లేకుంటే కేంద్రమే సీబీఐ విచారణ జరిపేదని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లోనే ఫార్మా సిటీపై యూ టర్న్ ఎందుకు తీసుకున్నారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల లాబీయింగ్‌కు ముఖ్యమంత్రి లొంగిపోయారన్నారు. రాహుల్ గాంధీ ఉన్నంత వరకు ప్రధానమంత్రిగా మోదీనే ఉంటారన్నారు. రాహుల్ ప్రధాని కావాలని ఎవరూ కోరుకోవడం లేదని, అలాంటి అవకాశం కూడా లేదన్నారు. ప్రపంచంలో మోడీకి ఉన్న ఆదరణెళి ఇందుకు నిదర్శనమన్నారు. అభయ హస్తం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శలు గుప్పించారు. దరఖాస్తు అవసరం లేకుండా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్లమెంట్ ఎన్నికల వరకు కాలయాపన కోసమే ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తులు అని అన్నారు. పార్లమెంట్ ఎన్నివల వరకు కాంగ్రెస్ నేతల ఇంటి చుట్టూ ప్రజలను తిప్పుకోవాలని భావిస్తోందన్నారు. రేషన్ కార్డ్స్ ఇవ్వకుండా .. రేషన్ కార్డుల వివరాలు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ వాడే వారి డేటా ప్రభుత్వం వద్ద ఉంటోందన్నారు. కాంగ్రెస్ అభయ హస్తంతో ప్రజలకు ఎలాంటి లబ్ది చేకూరదన్నారు. ప్రధాని మోదీ మెడిసిన్ ప్రపంచానికి సంజీవని అని అన్నారు. 22న అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం కోసం ప్రతి దేవాలయంలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తామన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

**రాహుల్ సమక్షంలో కండువా కప్పిన ఖర్గే**

**కాంగ్రెస్ అతిపెద్ద సెక్యులర్ పార్టీ అన్న షర్మిల**


**పార్టీ ఆదేశిస్తే..అండమాన్ వెళ్లమన్నా వెళతా**

**తండ్రి వైఎస్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటన**

**రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కోరిక**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఎట్టకేలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో షర్మిల చేరికతో గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలకు తెరబడింది.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీని విలీనం చేశామని షర్మిల అన్నారు. కాంగ్రెపార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతో పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప నేత అని అన్నారు. ఆయన ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశ లూ శ్రమించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ అని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, అందరినీ కలుపుతూ పని చేస్తుందన్నారు. ఒక క్రిస్టియన్‌గా మణిపూర్‌లో చర్చిల కూల్చివేత తనను తీవ్రంగా బాధించిందన్నారు. సెక్యులర్ పార్టీ అధికారంలో లేకపోతే ఏం జరుగు తుందనడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీపై నమ్మకాన్ని తనతో పాటు ప్రజలందరిలో పెంచిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించి పోటీ




చేయలేదని వెల్లడించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది తన తండ్రి వైఎస్సార్ ఆశయమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గతరాత్రి భర్త అనిల్‌తో కలిసి షర్మిల ఢిల్లీ చేరుకున్నారు. గురువారం ఉదయం షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ నేతలు, షర్మిల అనుచరులు ఏఐసీసీ కార్యాలయానికి వచ్చారు. ఇదిలావుంటే కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు ఆంధ్ర పీసీసీ పగ్గాలు అప్పగించేందుకే రాహుల్ మొగ్గు చూపుతున్నారు. ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర నేతలతో జరిగిన సమావేశంలో.. ఆయన, మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా షర్మిల ప్రస్తావన తీసుకొచ్చారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు మాజీ ఎంపీలు తప్ప ఆమె రాకను అందరూ స్వాగతించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తన అభిప్రాయాన్ని వెల్లడిస్తుండగా.. రాహుల్ జోక్యం చేసుకుని.. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనం కోసం కాంగ్రెస్ పార్టీలో పని చేస్తానని వైఎస్ షర్మిల తెలిపారు. తనకు ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పని చేస్తానని ఈ సందర్భంగా షర్మిల స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉంది. దేశంలో అతి పెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్. అన్ని వర్గాలను ఏకం చేసిన ఘనత హస్తం పార్టీది. వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసినందుకు సంతోషంగా ఉంది. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. నేను వైఎస్ అడుగుజాడల్లో నడుస్తాను.' అని షర్మిల పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి కాంగ్రెస్ లో వైఎస్సార్టీపీ ఓ భాగమని, కార్యకర్తలు, నేతలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ లక్ష్యాల మేరకు పని చేస్తారని చెప్పారు. 'మణిపూర్ లో హింస చాలా బాధ కలిగించింది. ఈ పరిస్థితులు మారాలంటే దేశంలో సెక్యులర్ పార్టీ అధికారంలోకి రావాలి. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసమే కష్టపడి పని చేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నేనూ నడుస్తాను. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాం. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అధిష్టానం ఆదేశిస్తే ఏపీలోనే కాదు అండమాన్ లో పని చేయడానికైనా సిద్ధం.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు అప్పగించే బాధ్యతలపై ఆసక్తి నెలకొంది. ఏఐసీసీలో పదవి ఇస్తారా. లేదా ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా.? అనేది తెలియాల్సి ఉంది. అయితే, షర్మిలకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ పగ్గాలు అప్పగించేందుకు రాహుల్ మొగ్గు చూపుతున్నారని సమాచారం. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఆమెకు ఏపీ పగ్గాలు అప్పగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ, అదే జరిగితే ఏపీలో అన్నాచెల్లెళ్ల మధ్య రాజకీయం మరింత ఆసక్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అప్పట్లో, వైసీపీ తరఫున ఆమె పాదయాత్ర చేసి తన అన్న జగన్ కు అండగా నిలిచారు. అనంతరం తెలంగాణలో పార్టీని స్థాపించి ఇప్పుడు కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఈ క్రమంలో రాజకీయం ఎలాంటి మలుపులు తిరుగుతుందో అనేది అందరిలోనూ ఆసక్తిగా మారింది.

# అద్దెబస్సుల యాజమానులతో చర్చలు సఫలం

**నేటినుంచి యధావిధిగా బస్సులు**

**సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తాం**

**ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వెల్లడి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అద్దె బస్సు ఓనర్లతో చర్చలు సఫలం అయ్యాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జ నార్ తెలిపారు. గురువారం బస్ భవన్‌లో అద్దె బస్సు ఓనర్లతో ముగిసిన సమావేశం అనంతరం ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లతో సమావేశంలో పలు అంశాలు చర్చించామని పేర్కొన్నారు. వారు కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు. వారంరోజుల్లో సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకు గాను సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తామని తెలిపారు. రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యధావిధిగా అ÷-దదె బస్సులు నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి కూడా ఫ్రీబస్ సర్వీస్ ఉంటుందని అలాగే సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా నడుపుతామని సజ్జనార్ పేర్కొన్నారు. కాగా, అంతకుముందు అ÷-దదె బస్సు ఓనర్ల సంఘం నేతలు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రేపటి నుంచి బస్సులు నడపమని స్పష్టం చేశారు. నేటి నుంచి యాధావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని, సంక్రాంతికి కూడా ఉచిత బస్సు సర్వీసులు ఉంటాయని.. స్పెషల్ బస్సులు నడుపుతామని సజ్జనార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 'మహాలక్ష్మి' పథకం కింద ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో, పల్లె వెలుగు బస్సుల్లో డిసెంబర్ 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బస్సుల్లో రద్దీ పెరిగింది. ప్రయాణికుల సంఖ్య రెండింతలు అయ్యింది. ముఖ్యంగా ఎక్స్ ప్రెస్ బస్సులు, గ్రామాలకు వెళ్లే చివరి బస్సుల్లో రద్దీ మరీ ఎక్కువగా ఉంటోంది. కొన్ని ప్రాంతాల్లో బస్సుల కిటికీల్లోంచి సైతం మహిళా ప్రయాణికులు ఎక్కుతున్నారు. ఫుట్ బోర్డుల వద్ద సైతం వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో అద్దె బస్సుల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయంటూ వాపోయారు. కేఎంపీఎల్ కూడా రావడం లేదని, అందుకే సమ్మెకు వెళ్తున్నట్లు ప్రకటించారు. బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులు వెళ్లడంతో టైర్లు వేడెక్కి పేలే అవకాశం ఉంది. కమాన్ కట్టలపై అధిక లోడు పడి విరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్ఎంకు నోటీసులిచ్చారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అయితే, గురువారం సంస్థ ఎండీ సజ్జనార్ వారిని పిలిపించి సమస్యలపై చర్చించారు. సమస్యలు పరిష్కరిస్తామన్న సజ్జనార్ హామీతో వారు సమ్మెకు వెళ్లాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 2,700 అద్దె బస్సులు నడుస్తున్నాయి. మరోవైపు, సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి 4,484 ప్రత్యేక బస్సులను నడిపేలా టీఎస్ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకూ హైదరాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. 626 బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్లకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. భాగ్యనగరం నుంచి ఏపీకి రద్దీ దృష్ట్యా 1,450 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. అటు, రాష్ట్రంలో 'మహాలక్ష్మి' పథకం విజయవంతంగా అమలవుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ స్కీం కింద ఇప్పటివరకూ 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించినట్లు తెలుస్తుండగా, మంత్రులు అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్ఆర్టీసీకి పూర్తి సహకారాలు అందిస్తామని, సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, ఇతర సెటిల్ మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రతి రోజూ 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లు మంజూరు చేస్తున్నామని అధికారులు వివరించారు. సంస్థను బలోపేతానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై ఆలోచిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. లాజిస్టిక్స్, కమర్షియల్, తదితర టికెటేతర ఆదాయంపైనా దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ని గురువారం రాత్రి ప్రజాభవన్ లో ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖ లు మర్యాదపూర్వకంగా కలిశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కాశ్మీర్ నుంచి తెప్పించిన శాలువాతో చిరంజీవి గారు సత్కరించారు.చిరంజీవి దంపతులకు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి భట్టి విక్రమార్కసత్కారం చేశారు. ఆయన వెంట కుమారుడు సూర్య విక్రమాదిత్య ఉన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో చేర్యాల ప్రాంతం అభివృద్ధి శూన్యం

చేర్యాల,జనవరి 4 అక్షిత ప్రతినిధి: బీఆర్ఎస్ పాలనలో చేర్యాల ప్రాంతం అభివృద్ధి శూన్యమని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు.గురువారం చేర్యాల మండల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేర్యాల వెనక్కి నెట్టి వెయబడేందని అన్నారు.చేర్యాలను జిల్లాల పునర్విభజనలో భాగంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని, అసెంబ్లీ జనగామ, రెవెన్యూ డివిజన్ సిద్దిపేట, హుస్నాబాద్, ఎంపీ భువనగిరి ఇలా మూడు ముక్కలుగా విభజించి చేర్యాల ప్రాంత ప్రజలను అశాస్త్రీయంగా విడదీసి అన్ని రకాలుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. నేడు జనగామలో ఎమ్మెల్యేగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఈ ప్రాంతం పైన ఆయనకు ఏమాత్రం ప్రేమ లేదని ఎద్దేవా చేశారు. నాడు ఎమ్మెల్యేగా గెలిచిన కొమ్మూరి చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేసిన చేర్యాల మత్తడి స్థలంపై కోర్టులో కేసు వేసి కబ్జా నుంచి విడిపించి ప్రజలకు అప్పజెప్పే వరకూ పోరాటం చేసిన ఘనత కొమ్మూరి ప్రతాప్ రెడ్డికే దక్కిందన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ నిర్వహించిన అనేక ఉద్యమాలలో ప్రతాపరెడ్డి కీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుండి నడిపించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సిపిఐ పార్టీగా చిత్తశుద్ధితో కృషి చేశామని ఆయన అన్నారు.జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే నైతిక విజయం అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత సమస్యల సాధన కోసం ఎంతో అభివృద్ధి చేసిన కొమ్మూరి కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి వర్గంలో చోటు కల్పిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, వలబోజు నరసింహ చారి, బండారి సిద్దయ్య గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య తదితరులు ఉన్నారు.




# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ పర్యటన

**పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**రాష్ట్ర సమస్యలపై ప్రస్తావన**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. అంతకుముందు కేంద్ర పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. విభజన అంశాలు, నిధుల రాకపై చర్చించారు. అ తర్వాత కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావాత్ తోనూ రేవంత్ భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని వినతిపత్రం అందించారు.సీఎం రేవంత్ తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జాయింట్ డైరెక్టర్ ఆమ్రపాలి ఉన్నారు. అలాగే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి గురువారం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఉదయం 11 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. రాహుల్ గాంధీ చేపటనున్న భారత్ న్యాయ యాత్ర పై లోక్ సభ ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలన్నదాని పై చర్చించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, హాజరయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో పొత్తులు, పై ఎత్తుల విషయం, తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటడ్ పోస్టుల విషయంపై చర్చించినట్లు తెలుస్తో



# ఇచ్చోడ లో డిగ్రీ పరీక్షల్లో జోరుగా మాస్ కాపీయింగ్







**అదిలాబాద్ అక్షిత బ్యూరో :-**

అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో పాటు ఇచ్చోడ మండల కేంద్రంలో ఐదు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి విద్యార్థులు పరీక్షల్లో పాస్ అవడంతో పాటు తమ కళాశాల రిజల్ట్ ను చూపెట్టుకోవడం కోసం పరీక్ష కేంద్రాల్లో కళాశాల నిర్వాహకులే మాస్ కాపీయింగ్ కు సహకరిస్తున్నారని అనడానికి ఈ పరీక్ష కేంద్రాల పరిషత్ ప్రాంతాల్లో మాస్ కాపీయింగ్ చిట్టిలే నిదర్శనం అధికారులను సైతం మేనేజ్ చేయడంతో పరీక్ష కేంద్రాలకు తనిఖీలకు వచ్చి ఉన్నతాధికారులు సమాచారం ముందస్తుగా కళాశాల నిర్వాహకులు తెలుసుకోవడంతో విద్యార్థులను సిట్రైట్ చేస్తున్నారని స్టూడెంట్లు బహిరంగ చర్చించుకుంటున్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి...సుగంధ



**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

మండల విద్యా వనరుల కేంద్రం ఇబ్రహీంపట్నంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని ఇబ్రహీంపట్నం మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎన్ సుగంధ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వై రామకృష్ణ, ఎల్ కిరణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ,వెంకటేశ్వర రెడ్డి ,రాములు యూటీఎఫ్ మండల కమిటీ సభ్యులు కే రవి ,శ్రీరాములు, బి .అరుణ, అలివేలు, రజిత, సుమలత, పుష్ప, అనూష , అనసూయ, తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులకు అందరికీ సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే జీవితం చరిత్ర పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్. సుగంధ మాట్లాడుతూ భారత దేశ మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందంజలో ఉండాలని, పూలే ఆశయ సాధనలో పాలు పంచుకోవాలని మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేసిన గోవర్ధన్ రెడ్డి

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచాల మండల జడ్పీటీసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**


మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెన్నార్ యువసేన నాయకులు ఇటికల గోవర్ధన్ రెడ్డి గత పది సంవత్సరాల నుండి పరీక్ష ప్యాడ్లను ఇస్తు, ఈ సంవత్సరం కూడా తన సొంత ఖర్చులతో పరీక్ష ఫ్యాడ్లు అవసరమైన మెటీరియల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి 10/10 సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. అతి త్వరలో స్టడీ మెటీరియల్ ను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మాధవ రెడ్డి, విద్యార్థిని , విద్యార్థులు , ఎమ్మెన్నార్ యువసేన టీం సభ్యులు ఓరుగంటి మహేష్ గౌడ్, ధనరాజ్, బూర శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీపీ జ్యోతి పై అవిశ్వాసం తెలియజేస్తూ ఆర్డిఓకు వినతి.



### ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందన్న ఆరోపణ





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసం ప్రకటిస్తూ పదిమంది ఎంపీటీసీ సభ్యులు గురువారం చౌటుప్పల్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీల యొక్క అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా , అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధుల దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, మండల పరిషత్ తీర్మానాలకు వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు అందువలన మేము పదిమంది ఎంపీటీసీలము రామన్నపేట మండల కేంద్రంలో సమావేశమై ఆమెపై అవిశ్వాసము ప్రకటిస్తూ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని వారు తెలిపారు. తక్షణమే ఆమెను మండల ప్రజా పరిషత్ ఆధ్యక్ష పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పూస బాలమణి, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, హర్షిని తదితరులున్నారు.

## సాగర్ రింగ్ రోడ్డు వద్ద తుది దశకు చేరుకున్న స్కై ఫ్లై ఓవర్ పనులను పరిశీలించిన ఎల్బీనగర శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు చే కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ చౌరస్తాని ఫ్రీ సిగ్నల్ చౌరస్తాగా మార్చడం జరిగిందన్నారు. ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో భాగంగా దాదాపు 658 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. దాదాపు అన్ని ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులు పూర్తి కావడం జరిగింది. ఎల్.బి.నగర్ జంక్షన్ వద్ద కుడి, ఎడమ ఫ్లై ఓవర్లు,అండర్ పాసులు, నాగోల్ జంక్షన్ ఫ్లై ఓవర్,కామేనిని జంక్షన్ వద్ద రెండు వైపులా ఫ్లై ఓవర్లు, చింతలకుంట జంక్షన్ వద్ద అండర్ పాస్,బైరామల్ గూడ(ఆలేఖ్య టవర్స్) జంక్షన్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించడం జరిగింది. ప్రస్తుతం ఆలేఖ్య టవర్స్ వద్ద సెకండ్ లెవెల్ నూతన స్కై ఫ్లైఓవర్ పనులు తుది దశకు చేరుకోవడం జరిగింది అని తెలిపారు. సంక్రాంతి వరకు పనులు పూర్తి స్థాయిలో జరుగుతాయి అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇట్టి పనులు పూర్తి అయ్యాక ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు. కరోన సమయంలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం వల్లే రోడ్డు వెడల్పు పనులు, ఫ్లై ఓవర్ పనులు వేగవంతంగా చేయడం జరిగిందని తెలిపారు.అట్టి పనుల్లో కొన్ని ఆటంకాలు రావడం జరిగింది.అయిన కూడా మేము భయపడకుండా వారిని ప్రేమతో ఒప్పించి రోడ్డు వెడల్పు పనులు చేయడం జరిగిందని తెలిపారు.అప్పుడు అలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఇప్పుడు మీరు అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నారు అని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో గజ్జల మధుసూదన్ రెడ్డి,జక్కిడి మల్లారెడ్డి ,మధుసాగర్, మహేష్ రెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ సర్పంచ్ కుటుభానికి మాజీ మంత్రి పువ్వాడ పరామర్శ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ సర్పంచ్ కాంపాటి లలిత మాతృమూర్తి సంగపొంగు ఎల్లమ్మ(85) ఇటీవలే మృతి చెందారు.గురువారం పువ్వాడ ఉదయ్ నగర్ లోని వారి నివాసంకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పువ్వాడ ఉదయ్ నగరంకి వెళ్ళి సర్పంచ్ కాంపాటి లలిత కాంపాటి రవి నరిస్సింహ లను ఆయన పరామర్శించారు.వారి వెంట ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సర్పంచ్ లు మెంటెం రామారావు దారా శ్యామ్ ప్రదీప్ కార్పొరేటర్ నాగండ్ల కోటి బీఆర్ యస్ మండల అధ్యక్షుడు వీరు నాయక్ పిన్ని కోటేశ్వర రావు దేవేందర్ భీరెడ్డి నాగచంద్రా రెడ్డి వెంకట రమణ దేవబక్తుని కిషోర్ బాబు తదితరులు ఉన్నారు.



## గురుకులంలో 5వ తరగతి ప్రవేశం పరీక్ష దరఖాస్తు చేసుకోవాలి అని బోథ్ గురుకులం ప్రిన్సిపాల్ ప్రచారం..



**అదిలాబాద్ అక్షిత బ్యూరో:-**

బోథ్ మండల కేంద్రంలో గురువారం మండలంలోని ప్రైమర్ స్కూల్ తిరుగుతూ 5వతర్గతి ప్రవేశం కోసం ప్రచారం చేశారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అప్లైయి చేసుకోండి అని విద్యార్థుల కు వివరించారు.తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్దమైన నైపుణ్యాలను వెలికితీస్తూ 21వ శతాబ్దంలో సవాళ్ళను ధీటుగా ఎదురుకోవడానికి సిద్ధం చేస్తుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బోథ్ ప్రిన్సిపాల్ బి.యం.స్వర్ణలత అన్నారు. ఈ అవకాశం 6వ తేదీ చివరి రోజు కావునా అందరూ ఆప్లై చేసుకోవాలి అని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష 11/02/2024 నాడు ఉదయం 11గంటలనుండీ మధ్యాహ్నం 1గంటవరకు అన్ని జిల్లాల్లో ఎంపిక చేయబడిన కేంద్రాలలో ప్రవేశం పరీక్ష నిర్వహించబడును అని తెలిపారు.ఆన్లైన్ లో %ఫ్ట్ర్స్త్ర స్త్రబతీబనబశ్రీఖవ్.వశ్రీఖఅస్త్రఖఖు.స్త్రశీజ్.అఅ% వెబ్ సైట్ సందర్శించాలి అని తెలిపారు.అభ్యర్ధి కి బదులు వేరే వారి ఫోటోలు పెట్టి ధారఖాస్తు చేసినచో వారిపై సెక్షన్ 416 ఆఫ్. ఐ. పి.సి.1860 ప్రకారం క్రిమినల్ చర్యలు చేపట్టబడును అని తెలిపారు. ఇతర సమాచారం కోసం హెల్ప్ లైన్ 180042545678 సంప్రదించాలి అని తెలిపారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్,సంతోష్,కిరణ్ ఉపాధ్యాయులు పాలుగొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీ నందు టీఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు సిలివేరు నారాయణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి టీఎస్ యుటి ఎఫ్ -2024 క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని కోరారు. పాఠశాలలలో మౌలిక వసతుల రూపకల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఉపాధ్యాయ ఉద్యోగ ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఏర్పడింది కావున ఉపాధ్యాయుల సమస్యలన్నీ కూడా త్వరలో పరిష్కరించబడతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువా రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, కె.సంజీవరావు, యుగంధర్, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్ కార్యదర్శులు మెహతాబ్ ఘని, రజియుద్దిన్ గిరి,సతీష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడాకారుడుని అభినందించిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ లో హాకీ క్రీడలో రాణించిన విద్యార్థిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. సుబేదారి ఇన్స్ స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ షూకూర్ తనయుడు మహమ్మద్ అబ్దుల్ హన్నన్ గత నెల డిసెంబర్ 28 నుండి జనవరి 1వ తేది వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం, గ్వాలియర్ జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున హాకీ క్రీడలో పలు పోటీల్లో పాల్గొన్ని తెలంగాణ హాకీ జట్టు గెలుపులో కీలకంగా నిలిచాడు. ఈ సందర్భంగా క్రీడల శాఖ జారీ చేసిన సర్టిఫికెట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ హాకీ క్రీడాకారుడు హన్నన్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సాహించాలని. ముఖ్యంగా నిరంతరం విదులు నిర్వహిస్తూనే తన కుమారుడిని క్రీడాల్లో రాణించే విధంగా ప్రోత్సాహించిన సుబేదారి ఇన్స్ స్పెక్టర్ షుకూర్ ను పోలీస్ కమిషనర్ అభినంధించ్చారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ఇదా సహకార ఫెడరలిజం?



ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్‌లో ఢిల్లీ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, హిమాచల్‌ప్రదేశ్ తదితర ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల శకటాలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడవటమే! 'ఇండియా అనగా భారత్ రాష్ట్రాల సమాహారం'గా ఉంటుందంటూ రాజ్యాంగంలో పేర్కొన్న సమాఖ్య సూత్రాలకు, సమానత్వానికి ఈ చర్య విఘాతం. రాజ్యాంగానికి, దాని విలువలకు పునరంకితమౌతామని ప్రతినబూనడానికి గణతంత్ర దినోత్సవాలను నిర్వహించుకుంటాం. 75 సంవత్సరాల స్వాతంత్ర్యోద్యమ అమృత ఉత్సవాలను జరుపుకుంటుండటంతో ఈ ఏడాది ఉత్సవాలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మత రాజ్యంగా మార్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న మోడీ సర్కారు అందుకు ఆటంకంగా ఉన్న రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేందుకు అన్ని యత్నాలు చేస్తోంది. ఈ ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ఎంపికైన శకటాల తుది జాబితా ఇప్పటివరకూ ఖరారు కానప్పటికీ ప్రతిపక్షాల పాలనలో ఉన్న మూడు రాష్ట్రాల శకటాలను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించడంపై తీవ్ర చర్చ నడుస్తోంది.

రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి, సాధించిన ప్రగతికి, సాధించబోయే లక్ష్యాలకు ప్రతీకలుగా శకటాలను రాష్ట్రాలు రూపొందిస్తాయి. ఏటా జనవరి 26న రాజ్‌పథ్ (ప్రస్తుత కర్తవ్యపథ్)లో రాష్ట్రాలు ప్రత్యేక శకటాలను ప్రదర్శించడం 1953 నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది 30 రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపాయి. ఏటా 15 నుంచి 16 రాష్ట్రాలకే అవకాశం లభిస్తోంది. 2017 నుంచి గత ఎనిమిదేళ్లలో ఆరు సార్లు పంజాబ్, ఐదుసార్లు పశ్చిమబెంగాల్, మూడుసార్లు ఢిల్లీ శకటాలు తిరస్కరణకు గురయ్యాయి. 'ప్రజాస్వామ్యానికి తల్లి %--% ఇండియా' 'వికసిత భారత్' ఈ ఏడాది రిపబ్లిక్ డే దినోత్సవ కీలక అంశాలుగా కేంద్రం సెప్టెంబర్‌లో ప్రకటించింది. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, లాలా లజపతిరారు వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతిని చాటేలా పంజాబ్, విద్య, వైద్య రంగాల్లో ప్రగతిపై ఢిల్లీ, కన్యాశ్రీ పథకాన్ని పరిచయం చేస్తూ పశ్చిమ బెంగాల్ శకటాలను రూపొందించాయి. ఏటా మాదిరిగానే కేంద్రం చెప్పేదొకటే%ా% ఆయా రాష్ట్రాల శకటాలు తమ ఇతివృత్తాలకు అనుగుణంగా లేవని.గత ఏడాదిసైతం ఇదే తంతు చోటుచేసుకుంది. బిజెపి ఏలుబడిలోని ఉత్తరప్రదేశ్, గుజరాత్, అరుణాచల్‌ప్రదేశ్, హర్యానా, మేఘాలయ, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్, గోవాతోపాటు ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరిగిన మరో రెండు మూడు రాష్ట్రాల శకటాలకే అనుమతించారు. కేరళ ప్రభుత్వం రూపొందించిన నారాయణ గురు శకటాన్ని, తమిళనాడు ప్రభుత్వం రూపొందించిన తొలి స్వాతంత్ర్య సమరయోధురాలు వేనాచయ్యర్ శకటాన్ని, మన రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య శకటాన్ని, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూపొందించిన సుభాష్ చంద్రబోస్ శకటాన్ని తిరస్కరించారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటిచెప్పేలా శకటాలు రూపొందించాలంటూ%ా%అలాంటి త్యాగశీలుర శకటాలను తిరస్కరించడం బిజెపి కపటత్వానికి నిదర్శనం. ఇవన్నీ ప్రదర్శనకు నోచుకుంటే దేశ ప్రజలను ఏకతాటిపై నిలిపిన మహెూజ్వల చరితను కళ్ల ముందు సాక్షాత్కరింపజేయడమే. ఆ మహత్తర పోరాటంలో ఎటువంటి భాగస్వామ్యం లేకపోగా, నీరుగార్చేందుకు శాయశక్తులా ప్రయత్నించిన ఆర్‌ఎస్‌ఎస్ అసత్య ప్రచారం సాగిస్తోంది. నాటి ఉద్యమ ఘట్టాలు వెలుగుచూస్తే.. తమ బాగోతం బయటపడుతుందనే గత ఏడాది తిరస్కరింది. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పాల్సిన గణతంత్ర వేడుకల్లో లౌకిక విలువలకు, రాష్ట్రాల హక్కులకు విఘాతం కలిగించడం రాజ్యాంగంపై దాడే. ఈ ఏడాది ప్రదర్శనకు ఎంపికైన శకటాల్లో 90 శాతం బిజెపి పాలనలోనివేనని పంజాబ్ సిఎం పేర్కొన్నారు. రాజకీయ కారణాల వల్ల రాష్ట్రాల శకటాలను తిరస్కరించారన్న విమర్శలపై పూర్తిస్థాయిలో స్పందించి, వాటిని సరిచేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. ఇప్పటికైనా కేంద్రం ప్రకటించిన ఇతివృత్తానికి అనుగుణంగా రూపొందించిన శకటాలను అనుమతించాలి. భారత రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి వ్యవహరించాలి. అందుకు కేంద్రంపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాతంత్ర వాదులు ఒత్తిడి తేవాలి.

## వాడుకలోలేని ఖాతాలపై మినిమం బ్యాలెన్స్ చార్జీలు వద్దు

### బ్యాంకులకు ఆర్బీఐ ఆదేశం



ముంబై,

రెండేండ్లకుపైగా ఎటువంటి లావాదేవీలు లేకుండా ఇన్‌ఆపరేటివ్‌గా ఉన్న ఖాతాలపై మినిమం బ్యాలెన్స్ లేదంటూ చార్జీలను వేయవద్దని బ్యాంకులను బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆదేశించింది. అలాగే స్కాలర్‌షిప్ నగదును పొందడం కోసం లేదా ప్రత్యక్ష నగదు బదిలీల కోసం తీసుకున్న ఖాతాల్లో రెండేండ్లకుపైగా ఎలాంటి లావాదేవీలు జరుగకున్నా.. వాటిని ఇన్‌ఆపరేటివ్ ఖాతాలుగా పేర్కొనరాదనీ స్పష్టం చేసింది. అన్‌క్లెయిమ్డ్ బ్యాంక్ డిపాజిట్లను తగ్గించే చర్యల్లో భాగంగా, ఇన్‌ఆపరేటివ్ ఖాతాలపై విడుదల చేసిన తాజా సర్క్యులర్‌లో బ్యాంకులకు ఆర్బీఐ ఈ సూచనలు చేసింది. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి. 'బ్యాంకింగ్ వ్యవస్థలో పేరుకుపోయిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడానికి, సదరు డిపాజిట్లు వాటి నిజమైన హక్కుదారులు/యజమానులు/వారసులకు చేరడానికి బ్యాంకులు, ఆర్బీఐ ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలకు ఈ కొత్త మార్గదర్శకాలు కలిసొస్తాయని ఆశిస్తున్నాం' అని ఈ సందర్భంగా సర్క్యులర్‌లో ఆర్బీఐ పేర్కొన్నది.

## అధిక పెన్షన్‌కు మే 31 వరకూ గడువు

న్యూఢిల్లీ, జనవరి 3: అధిక పెన్షన్‌ను ఎంచుకునే ఉద్యోగుల వేతన వివరాల్ని యాజమాన్యాలు అప్‌లోడ్ చేయడానికి ఈపీఎఫ్‌వో మే 31వరకూ గడువు పొడిగించింది. గతంలో ఇచ్చిన ఈ గడువు డిసెంబర్ 31తో ముగియడంతో మరోసారి పెంచినట్టు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అధిక పెన్షన్‌కు అర్హులైన ఈపీఎఫ్‌వో పెన్షనర్లు/సభ్యులు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ సదుపాయాన్ని 2023 ఫిబ్రవరి 26న సంస్థ ప్రారంభించింది. ఉద్యోగుల దరఖాస్తులకు పలుదఫాలు పెంచిన గడువు జూలై 11తో ముగిసింది. ఈ సమయానికి 17.49 లక్షల దరఖాస్తులు ఈపీఎఫ్‌వోకు అందాయి.అధిక పెన్షన్ కోసం ఆప్షన్/ఉమ్మడి ఆప్షన్ వ్యాలిడేట్ చేయడానికి దరఖాస్తులు సమర్పించే చివరితేదీని 2023 జూలై 11 వరకూ పొడిగిస్తున్నట్టు వెల్లడించింది. దరఖాస్తుదారుల వేతన వివరాల్ని అప్‌లోడ్ చేయడానికి యాజమాన్యాలు, యాజమాన్యాల అసోసియేషన్లు గడువు పెంచాలన్న వినతి మేరకు తొలుత సెప్టెంబర్ 30, అటుతర్వాత డిసెంబర్ 31 వరకూ పొడిగించింది. ఇంకా యాజమాన్యాల వద్ద 3.6 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

# హైదరాబాద్ ఆఫీస్ భళా

### గత ఏడాది కార్యాలయ స్థల లీజింగ్ వృద్ధిలో రెండోస్థానం

### మార్కెట్‌లో కీలకంగా మారుతున్న జీసీసీలు

### నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదిక

హైదరాబాద్ :

దేశంలోని ప్రధాన నగరాల్లో 2023లో జరిగిన ఆఫీస్ స్పేస్ లీజింగ్ వృద్ధిలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్టు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా బుధవారం తెలిపింది. ఓ వెబినార్‌లో భారతీయ హౌజింగ్, ఆఫీస్ మార్కెట్‌పై విడుదల చేసిన తమ నివేదికలో కార్యాలయ స్థల విపణిలో గత ఏడాది గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) హవా స్పష్టంగా కనిపించినట్టు పేర్కొన్నది.అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక-రాజకీయ ఆందోళనకర పరిస్థితులున్నా.. హైదరాబాద్‌సహా దేశంలోని 8 ప్రధాన నగరాల్లో 2022తో పోల్చితే 2023లో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ 15 శాతం పెరిగి 59.6 మిలియన్ చదరపు అడుగులకు చేరినట్టు నైట్ ఫ్రాంక్ వివరించింది. 2019 (60.6 మిలియన్ చదరపు అడుగులు)లో గరిష్ఠంగా ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరిగింది. ఆ తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం.

## బెంగళూరు డౌన్

గత ఏడాది బెంగళూరులో ఆఫీస్ స్పేస్ లీజింగ్ మందగించింది. 2023లో 12.5 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైంది. 2022తో పోల్చితే 14 శాతం తగ్గింది. ఇదే సమయంలో హైదరాబాద్‌లో 32 శాతం వృద్ధి కనిపించడం గమనార్హం. ఇక్కడ 8.8 మిలియన్ చదరపు అడుగుల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరిగిందని నైట్ ఫ్రాంక్ తెలియజేసింది. మొత్తంగా చూసినైట్టైతే నిరుడు బెంగళూరు, అహ్మదాబాద్‌ల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ పడిపోగా.. చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, పుణెల్లో పెరిగింది.

## జీసీసీల హవా..

దేశీయ ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో జీసీసీల హవా స్పష్టంగా కనిపిస్తున్నది. 2023లో 20.8 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని జీసీసీలు తీసుకున్నాయి. 2022తో పోల్చితే 58 శాతం పెరగడం గమనార్హం. చెన్నై తర్వాత హైదరాబాద్ ఆఫీస్ స్పేస్‌పైనే జీసీసీ కంపెనీలు మక్కువ చూపాయని నైట్ ఫ్రాంక్ ఇండియా డైరెక్టర్ జోసెఫ్ తిలక్ తెలిపారు. హైదరాబాద్‌లో అత్యుత్తమ జీవనశైలి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రతిభ, నైపుణ్యం కలిగిన యువత ఉండటం కార్పొరేట్లకు కలిసొస్తున్నది. అదీగాక దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ ఉన్నది. ఈ క్రమంలోనే అద్దెలు ఎలా ఉన్నా డిమాండ్ మాత్రం తగ్గడం లేదు.

## 32,880 గృహాల విక్రయాలు

గత ఏడాది కాలంలో హైదరాబాద్‌లో 32,880 యూనిట్ల ఇండ్లు అమ్ముడయ్యాయని నైట్ ఫ్రాంక్ తెలిపింది. ఇందులో మధ్యతరగతి ఇండ్లు, సరసమైన ధరల్లో ఉండే గృహాల కంటే అధిక బడ్జెట్ కూడిన ఇండ్ల క్రయవిక్రయాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నది. గత ఏడాదితో పోల్చితే వృద్ధి 6 శాతంగా ఉండగా, ధరల పెరుగుదల మాత్రం 11 శాతంగా ఉందని జోసెఫ్ తిలక్ తెలిపారు. అదే సమయంలో నగరంలో నివాస గృహాల కొత్త ప్రాజెక్టులు ఏడాది కాలంలో 46,985 యూనిట్లు ప్రారంభమయ్యాయని ఆయన వెల్లడించారు.



## తయారీరంగం మందగమనం

### 18 నెలల కనిష్ఠానికి పీఎంఐ

న్యూఢిల్లీ,

భారత్‌లో తయారీ రంగ వృద్ధి నెమ్మదించవచ్చన్న సంకేతాలు వెల్లడవుతున్నాయి. వచ్చే కొద్ది నెలలో ఈ రంగం వృద్ధి మందగిస్తుందన్న అంచనాలను తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) వెల్లడించింది. స్వల్ప, మధ్యకాలాల్లో తయారీ రంగానికి ఆర్డర్లు ఇచ్చే మేనేజర్లు, ఉత్పత్తికి అవసరమైన సరఫరాలు జరిపే మేనేజర్లను సర్వే చేసి ఈ ఇండెక్స్‌ను రూపొందించారు. భారత్‌కు సంబంధించి ఎస్ అండ్ పీ గ్లోబల్ నిర్వహించిన హెచ్‌ఎస్‌బీసీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ పీఎంఐ డిసెంబర్ సర్వే బుధవారం విడుదలయ్యింది. ఈ సర్వేను అనుసరించి డిసెంబర్‌లో మాన్యుఫాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ 54.9 స్థాయికి తగ్గింది. ఇది 18 నెలల కనిష్ఠస్థాయి.నవంబర్ నెలలో పీఎంఐ 56గా నమోదయ్యింది. అయితే 50 శాతానికి ఎగువన ఉన్న పీఎంఐ.. రంగం వృద్ధిని, 50 లోపు ఉంటే రంగం క్షీణతను సూచిస్తుంది. అంటే భారత్ తయారీ రంగం వృద్ధిబాటలోనే ఉన్నప్పటికీ, వృద్ధి వేగం మందగించినట్టు పీఎంఐ వెల్లడిస్తున్నది. దాదాపు 400 తయారీదార్ల ప్యానల్‌లో ఉన్న



పర్చేజింగ్ మేనేజర్లకు పంపించిన ప్రశ్నావళికి అందిన స్పందనలను ఎస్‌అండ్‌పీ గ్లోబల్ క్రోడీకరించి హెచ్‌ఎస్‌బీసీ ఇండియా మాన్యుఫాక్చరింగ్ పీఎంఐని లెక్కిస్తుంది. భారత్ తయారీ రంగం వృద్ధి డిసెంబర్‌లో సైతం కొనసాగిందని, కానీ కాస్త నెమ్మదించిందని హెచ్‌ఎస్‌బీసీ ఇండియా ఎకానమిస్ట్ ప్రంజుల్ భండారీ చెప్పారు. కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి..రెండింటీ వృద్ధి మందగించిందని తెలిపారు.

## ఉత్పత్తిదారుల విశ్వాసం

పర్చేజింగ్ మేనేజర్ల సర్వే వృద్ధి వేగం తగ్గినట్టు సంకేతాలిస్తున్నప్పటికీ, తయారీదారులు మాత్రం వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి జోరుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలకు అనుగుణంగా కొత్త ఎంక్వయిరీలు వస్తున్నందున తయారీదారుల వాణిజ్య విశ్వాసం పుంజుకున్నదని హెచ్‌ఎస్‌బీసీ సర్వే పేర్కొంది. ద్రవ్యోల్బణం తొమ్మిదినెలల కనిష్ఠానికి తగ్గిన నేపథ్యంలో తయారీ రంగానికి అవసరమయ్యే ముడి వ్యయాల పెరుగుదల రేటు సైతం డిసెంబర్‌లో తక్కువగా నమోదయ్యింది.

## ఈనెల 7న నల్గొండలో టీఎస్ యుటిఎఫ్ మైనార్టీ గురుకుల ఉపాధ్యాయుల సమావేశం మైనార్టీ గురుకుల రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఉమ్మడి నల్గొండ జిల్లా మైనార్టీ గురుకుల ఉపాధ్యాయుల కార్యవర్గ సమావేశం ఈనెల 7న నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ మైనార్టీ గురుకుల రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు తెలిపారు. గురువారం మిర్యాలగూడ మైనార్టీ గురుకుల పాఠశాలలో సన్నాహక సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల కార్యవర్గాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మైనార్టీ గురుకుల సమస్యల సాధనకై, హక్కుల పరిరక్షణకై అందరం ఐక్యమత్యంతో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. సమావేశానికి పాఠశాల ప్రిన్సిపల్ అరుణ అధ్యక్షత వహించగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, టీఎస్ యుటిఎఫ్ మిర్యాలగూడ టౌన్ ప్రధాన కార్యదర్శిమధుసూదన్, ఉపాధ్యక్షులు సాజిద్ అలీ , స్కూల్ కన్వీనర్ నూర్జహాన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను ఆవిష్కరించారు.

## నార్కట్ పల్లి ఎస్ఐపై వేటు

**ఐజీ తరుణ్ జోష్ ఉత్తర్వులు**

**గతంలోనూ సస్పెండ్ అయిన ఎస్ఐ**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**




నల్లగొండ జిల్లాలో అక్రమాల కు పాల్పడిన ఎస్ఐపై వేటు పడింది. నార్కట్ పల్లి ఎస్ఐ సైదాబాబును సస్పెండ్ చేస్తూ ఐజీ తరుణ్ జోష్ ఉత్తర్వులు జారీచేశారు. నార్కట్ పల్లి మండలంలో పేకాట ఆడుతున్న వారికి సపోర్ట్ చేసి వారి నుంచి లబ్ధిపొందినట్లు ఎస్పీ అపూర్వరావుకు ఫిర్యాదులు అందాయి. ఎస్పీ చేసిన విచారణలో ఆధారాలు లభించాయి. అవినీతి ఆరోపణల నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం ఎస్ఐని వీఆర్ కు ఎస్పీ అపూర్వరావు అటాచ్ చేశారు. గతంలో చిట్యాల, మర్రిగూడం మండలాల్లో పనిచేసే క్రమంలో పేకాటరాయుళ్లకు సపోర్ట్ చేశాడనే ఆరోపణలపై ఐజీ విచారణ చేయించారు. ఆ విచా రణలో ఎస్ఐ అక్రమాలు బయటపడ్డాయి. దీంతో సైదాబాబుపై సస్పెన్షన్ వేటు వేశారు. గతంలో కూడ మిర్యాలగూడలో పనిచేస్తూ అవినీతి ఆరోపణలపై సైదా బాబు సస్పెండ్ అయ్యారు.

## ఖమ్మం జిల్లా కు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు

**-టియుడబ్ల్యూ జే (ఐ జే యు) నేతల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి**

**-ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**-టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం**

**-మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా కు సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసింది.రాష్ట్ర సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రతినిధులు గురువారం సాయంత్రం హైదరాబాదులో కలిసిన కలిసిన సందర్భంలో ఈ విషయాన్ని మంత్రి వెల్లడించారు. ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి జాతీయ కార్యదర్శి వై. నరేందర్రెడ్డి టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు విరాక్అలీ కె.రాంనారాయణ తదితరులు సమాచార శాఖ మంత్రి పొంగులేటిని కలిసిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.రెండు రోజుల క్రితం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నేతలు చేసిన విజ్ఞప్తికి స్పందించిన పొంగులేటి పక్షం రోజులో ఏ.డీ కార్యాలయం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన మూడు రోజులకే కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం జిల్లా కేంద్రంగా ఏ.డి కార్యాలయం ఉండేది.తెలంగాణ విభజన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుతో ఖమ్మం ఏ.డి కార్యాలయం సూర్యాపేట జిల్లాకు తరలి వెళ్ళిన విషయం తెలిసిందే.ఏ.డి ఆఫీస్ మంజూరుతో జిల్లా కు అదనంగా రెండు ఏపీఆర్ఓ పోస్టులు, మూడు పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులు ఒక సీనియర్ అసిస్టెంట్ ఒక టైపిస్టు ఒక రికార్డు అసిస్టెంట్ పోస్టులు రానున్నాయి ఖమ్మంకు ఏ.డి కార్యాలయం మంజూరి పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలియజేసింది.కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్ సామినేని కృష్ణమురారి ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు ఖదీర్ టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు ఏనుగు వెంకటేశ్వరరావు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్ కనకు సైదులు నగర అధ్యక్ష కార్యదర్శులు మైసా పాపారావు చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. సమాచార శాఖ పురోభివృద్ధికి మరింత సహకారం అందించాలని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) కోరింది.

# ఉల్ఫాతో శాంతి ఒప్పందం

అస్సాం సాయుధ తిరుగుబాట్ల చరిత్రలో శుక్రవారం నాటి శాంతి ఒప్పందం ఓ మైలురాయి వంటిదనే చెప్పాలి. యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ఉల్ఫా)కు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఈ ఒప్పందం కుదిరింది. అరబింద రాజఖోవా నేతృత్వంలోని చర్చల అనుకూల ఉల్ఫా వర్గం మాత్రమే ఈ ఒప్పందంపై సంతకాలు చేసిందని గుర్తుంచుకోవాలి. అస్సాం ప్రజలకు సార్వభౌమాధికార, స్వతంత్ర రాజ్యాన్ని సాధించాలనే అసాధ్యమైన లక్ష్యంతో 1979లో ఉల్ఫా పురుడుపోసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ఉల్ఫా తీవ్రవాదులు ఆయుధాలు వదిలిపెట్టి ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెడతారు. దీంతో దశాబ్దాలుగా అస్సాంను పీడిస్తున్న వేర్పాటువాద హింసాకాండకు తెరపడుతుందని భావిస్తున్నారు.అస్సాంకు ప్రత్యేకమైన భాషా సంస్కృతులు, సహజవనరులు ఉన్నాయి. బలమైన అస్తిత్వ చైతన్యం కూడా ఉంది. 19వ శతాబ్దిలో తేయాకు తోటలు, బొగ్గుగనులు, చమురు శుద్ధి పరిశ్రమల్లో పనిచేసేందుకు పెద్ద ఎత్తున బయటివారు అస్సాంకు రావడం ఎక్కువైంది.

అస్సామీ స్థానిక సంస్కృతి, సంప్రదాయాలపై దీని ప్రభావం పడింది. స్థానిక, స్థానికేతరుల మధ్య ఉద్రిక్తతలు పెరగడం మొదలైంది. బయటివారి పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు తలెత్తాయి. వాటిలోంచి పుట్టుకువచ్చిందే ఉల్ఫా. లక్ష్యసాధనకు సాయుధ మార్గాన్ని ఎంచుకున్న ఈ సంస్థ క్రమంగా ఎదుగుతూ కొరకరాని కొయ్యగా మారింది. 1990లో అస్సాంపై ఉల్ఫా పట్టు పతాకస్థాయికి చేరుకున్నది. అప్పట్లో సమాంతర ప్రభుత్వం నడిపిన చరిత్ర ఆ సంస్థకున్నది. అస్సాం అడవుల్లో ఉల్ఫా ఆడిందే ఆట. పాడిందే పాట. చెట్ల ఆకులు కదలాలన్నా ఉల్ఫా నాయకుల అనుమతి ఉండాల్సిందేనని కథలు కథలుగా చెప్పుకొనేవారు. బడా కంపెనీల నుంచి కోట్లలో 'యుద్ధనిధి' వసూళ్లు జరిగేవి. యూనిలివర్ వంటి బహుళజాతి కంపెనీ నుంచి మూడున్నర కోట్లు రాబట్టుకోవడంపై అంతర్జాతీయంగా గగ్గోలు తలెత్తింది.ఉల్ఫా అణచివేతకు గట్టిచర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడులు రావడం మొదలైంది. దాంతో కేంద్రం సైన్యాన్ని పంపి తిరుగుబాట్లను అణచివేసేందుకు కఠిన పద్ధతులనే ప్రయోగించింది. 1200 మందికి పైగా ఉల్ఫా తీవ్రవాదులను అరెస్టు చేసింది. అస్సాంను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించింది. రాష్ట్రపతి పాలన విధించి సైనిక ప్రత్యేకాధికారాల చట్టం అమలు చేసింది. ఇవన్నీ కేంద్రానికీ, స్థానిక ప్రజలకు మధ్య దూరాన్ని పెంచాయి.కేంద్ర బలగాలకు ఉల్ఫాకు మధ్య జరిగిన సాయుధ ఘర్షణల్లో ఇప్పటిదాకా పదివేల మందికి పైగా మరణించారని ఒప్పంద కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించడం గమనార్హం. ప్రస్తుత ఒప్పందం అస్సాంకు శాంతి, సుస్థిరతలను తెస్తుందని అంటున్నారు. కానీ అది అంత సులభంగా సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.చర్చలను మొదటినుంచీ వ్యతిరేకిస్తున్న పరేశ్ బారువా నేతృత్వంలోని అతివాద వర్గం శాంతి ఒప్పందానికి దూరంగా ఉండిపోవడమే అందుకు కారణం. చర్చల అనుకూల వర్గంతో ఒప్పందం చేసుకొని అదే అంతిమ పరిష్కారమన్నట్టుగా హోంమంత్రి అమిత్ షా చెప్పుకొస్తున్నారు. కానీ అన్ని వర్గాలను కలుపుకొని వస్తేనే శాశ్వత శాంతి నెలకొంటుందని వేరే చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం పాక్షికంగానైనా ఉల్ఫా తీవ్రవాద సమస్యకు పరిష్కారం లభిస్తే మంచిదే.

# బీర సాగు..ఆదాయం బాగు.. ఖర్చు రూ.లక్షన్నర.. రాబడి రూ.4 లక్షలు

## కూరగాయ సాగులో ఆదర్శంగా నిలుస్తున్న రైతు హనీఫ్

గుమ్మడిదల, కౌలు రైతుగా పంటలను సాగు చేసుకున్న రైతు ఇప్పుడు భూస్వామి అయ్యాడు. కూరగాయ పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంభాపూర్ శివారులోని గ్రీన్ ఎకర్‌లో రైతుహనీఫ్ కూరగాయలను పండిస్తున్నాడు. ఆధునిక పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. డిమాండ్ తగ్గుట్టు కూరగాయల పంటలను సాగు చేస్తూ కాసుల వర్షం కురిపిస్తున్నారు. రైతు హనీఫ్ సాగు చేస్తున్న పంటలను రాష్ట్ర, జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు, వివిధ రాష్ట్రాల రైతులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అభినందిస్తున్నారు.

## ఖర్చు రూ.లక్షన్నర.. ఆదాయం రూ.4 లక్షలు

మల్చింగ్, పందిరి, డ్రిప్ పద్ధతిలో బీరకాయ పంట సాగు చేస్తున్నాడు. ఎకరా బీర సాగుకు దాదాపు రూ.లక్షన్నర ఖర్చు అవుతాయని, ఇందులో 25 టన్నులు బీర పంట దిడుబడి వస్తుందని రైతు తెలిపాడు. పెట్టుబడి, కూలీల ఖర్చు పోను ఎకరాకు సుమారుగా రూ.4 లక్షలు దిగుబడి సాధిస్తుందని, 12 ఎకరాల్లో రూ.50 లక్షల ఆదాయం సంపాదించవచ్చని వివరించాడు. వరి సాగుకన్నా కూరగాయల సాగుతోనే ఆదాయం ఎక్కువగా వస్తుందని చెబుతున్నాడు. రైతులకు కూరగాయల సాగుతో మంచి లాభాలు వస్తాయని వ్యవసాయాధికారులు, ఉద్యానవశాఖ అధికారులు సూచిస్తున్నారు.

## బీర సాగులో లాభాలు..

గ్రీన్ ఎకర్‌లో వరి పంట సాగుకు ప్రతికూల పరిస్థితుల్లో కూరగాయల పంటలపై రైతు హనీఫ్ దృష్టి సారించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సబ్సిడీలను వినియోగించుకుని కూరగాయలను సాగు చేశాడు. ఆధునిక పద్ధతులను పాటించారు. తనకున్న 20 ఎకరాలలో 8 ఎకరాల్లో మామిడితోట, 12 ఎకరాలు బీర పంటను మల్చింగ్, డ్రిప్, పందిరి సాగు ద్వారా పంటలను సాగు చేస్తున్నారు. ఇప్పుడు ఈబీరపంట కోతకు వచ్చింది. రెండు, మూడు రోజులకోసారి బీరకాయలను మార్కెట్‌కు తరలిస్తున్నారు.

## కూరగాయల పంటలనే నమ్ముకున్న

కూరగాయలను మల్చింగ్, డ్రిప్, పద్ధతిలో సాగు చేస్తున్న. ప్రస్తుతం బీర పంట సాగు చేస్తున్న. మల్చింగ్ ద్వారా కలుపు ఉండదు. డ్రిప్ ద్వారా ప్రతి మొక్కకూ ఎరువు అందిస్తా. చీడ పురుగులకు రసాయన ఎరువులు తక్కువ మొత్తంలో వాడుతాను. అధికంగా సేంద్రియ ఎరువుల వైపే మొగ్గు చూపిస్తా. సీజన్‌ను బట్టి పంట మార్పిడి చేస్తున్న. ఒకసారి టమాట, మరోసారి కాకర, బెండ వంటి కూరగాయల పంటలను సాగు చేస్తాను. డిమాండ్‌ను బట్టి కూరగాయలను సాగు చేస్తూ మంచి లాభాలు సాధించవచ్చు. కూరగాయ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తే రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి పెడుతారు.



# ‘సమ్మె’ట పోటు

లారీ డ్రైవర్ల సమ్మెతో దేశంలోని అనేక ప్రాంతాల్లో రహదారులు కిక్కిరిసిపోయాయి. దీంతో దేశ రవాణా వ్యవస్థ ఉక్కిరిబిక్కిరైంది. సరుకు రవాణా స్తంభించడంతో సామాన్యులు విలవిల్లాడిపోయారు. ట్యాంకర్ల మెరుపు సమ్మెతో ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెట్రోల్ బంకులకు వాహనదారులు ఎగబడటంతో దేశంలో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. పలు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో డ్రైవర్లు వీధుల్లో ప్రదర్శనలు జరిపారు. భారతీయ శిక్షాస్మృతి స్థానే ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన భారత న్యాయ సంహిత (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్)లోని కొన్ని నిబంధనలకు వ్యతిరేకంగా లారీ డ్రైవర్లు సమ్మెకు దిగారు. ముఖ్యంగా వాహనదారులు మరో వాహనాన్ని గానీ, పాదచారులను గానీ ఢీకొని పోలీసులకు ఆ సమాచారమివ్వకుండా ఉడాయించే ‘హిట్ అండ్ రన్’ కేసులకు సంబంధించిన శిక్షలపై వారు నిరసన తెలియజేస్తున్నారు. ఈ తరహా ఘటనలు పెచ్చరిల్లుతున్నాయనే ఉద్దేశంతోనే కేంద్రం కఠినమైన చట్టాలను తెచ్చిన మాట వాస్తవమే. అయితే న్యాయసంహితలోని 106/2 నిబంధనలో.. ఇలాంటి నేరాలకు శిక్షాకాలాన్ని ఒక్కమ్మడిగా రెండేండ్ల నుంచి పదేండ్లకు పెంచడాన్ని లారీల యజమానులు, డ్రైవర్లు వ్యతిరేకిస్తున్నారు.

దేశంలో సుమారు కోటి మంది దాకా డ్రైవర్ వృత్తిలో ఉన్నారు. వారిలో అత్యధికులు సమ్మెలో పాల్గొన్నారు. దీని ఫలితంగా సోమ, మంగళవారాల్లో 60-70 శాతం లారీలు రోడ్డెక్కలేదు. తాజా నిబంధనను వెనక్కి తీసుకోకపోతే డ్రైవర్ వృత్తిని చాలామంది వదిలేస్తారని, కొత్తవారు రావడానికీ జంకుతారని అఖిల భారత మోటర్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (ఏఐఎంటీసీ) అంటున్నది. దేహానికి రక్తనాళాల వ్యవస్థ ఎలాంటిదో దేశానికి సరుకు రవాణా వ్యవస్థ అలాంటిది. అందులో డ్రైవర్ పాత్ర చాలా కీలకం. వారు కుటుంబాలకు దూరంగా, సరైన భోజన వసతి లేకుండా, పద్మవ్యూహం లాంటి వాహనాల వలయంలో, విపరీతమైన ఒత్తిడితో పని చేస్తుంటారు. అలాంటి పరిస్థితుల్లో పొరపాట్లు, తప్పులు, ప్రమాదాలు జరగడం సహజమే. కొన్నిసార్లు అవతలివారి తప్పుల వల్ల కూడా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోవచ్చు. నిర్లక్ష్యంగా వాహనం నడపటాన్ని నివారించాలనే ఉద్దేశంతో శిక్షలు వచ్చాయన్నది గమనార్హం. ఇప్పుడు ఒక్కసారిగా శిక్షలను ఐదింతలకు పెంచడం సమ్మెకు కారణమైంది. దీనికి రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. పేదలను బలి చేస్తున్నారని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. కొత్త నిబంధనలు ఇంకా అమల్లోకి రాలేదని, ఏఐఎంటీసీని సంప్రదించిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకుంటామని కేంద్రం అంటున్నది. నిబంధనలు రూపొందించిన తర్వాత సంప్రదింపులు జరపడం విజ్ఞతాయుతం అనిపించుకోదు. పైగా విపక్ష ఎంపీలను పెద్దసంఖ్యలో సస్పెండ్ చేసి, హడావుడిగా చట్టాలు చేసి దేశం మీద వదిలే సంస్కృతి మంచిది కాదు. గత సమావేశాల్లో రికార్డు స్థాయిలో 146 మంది ఎంపీలను సభ నుంచి బయటికి పంపించిన సంగతి తెలిసిందే. మందబలం ఉంది కదా అని వెనుకాముందూ చూడకుండా పాలకపక్షం తనకు ఇష్టం వచ్చిన రీతిలో చట్టాలు చేయడం వల్ల తప్పులు జరిగి.. దేశానికి, ప్రజాస్వామ్యానికీ ముప్పు ఏర్పడుతున్నది. ఫ్యూడల్ ప్రభువుల ఫర్మానాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్య చట్టాలకు మధ్య తేడా సంప్రదింపులే. చర్చలు జరపకుండా పాలకపక్షం తన అభీష్టాన్ని దేశం మీద రుద్దడం ‘ప్రజాస్వామిక నియంతృత్వం’ అవుతుంది. ముందుగానే సంబంధిత భాగస్వామ్య పక్షాలను, అన్నిపార్టీలను సంప్రదించి, పార్లమెంటులో లోతుగా చర్చించిన తర్వాతనే నిబంధనలు రూపొందించి ఉంటే దేశ ప్రజలకు ఈ అవస్థలు తప్పేవి.

# జిమ్ మెనూ ఏమిటి?


కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలోఎలాంటి మార్పులు చేసుకోవాలి?జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్



పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తిం టారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.ఇది మంచిది కాదు. ప్రతీ భోజనం లో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళు ్ల, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ -పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

# దేశంలో ట్రాఫిక్‌జామ్

దేశవ్యాప్తంగా భారీగా ట్రాఫిక్‌జామ్, పెట్రోల్ బంకుల్లో పెద్దపెద్ద లైన్ల మధ్య కొత్త సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు. హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలన్నింటిలో ఈ పరిస్థితే కనిపించింది. ట్రాఫిక్‌జామ్ కారణంగా కొన్ని ప్రాంతాల్లో అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడింది.



అంబులెన్స్‌లు నడిరోడ్డుపై నిలిచిపోయాయి. సంబంధిత దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. లారీ, ట్రక్కులు, ప్రైవేటు బస్సుల డ్రైవర్లు చేస్తున్న నిరసనే దీనికి ప్రధాన కారణం.దేశవ్యాప్తంగా రవాణా రంగం స్తంభించిపోయింది. సరుకు రవాణా చేసే లారీలు, ట్రక్కులు, ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పెట్రోల్ ట్యాంకర్ల డ్రైవర్లు కూడా నిరసన బాట పట్టడంతో ఇంధన కొరత తలెత్తుతుందనే భయంతో ప్రజలు బంకుల వద్ద బారులుతీరారు. ఒక్కసారిగా వందల మంది పోటెత్తడంతో అనేకచోట్ల నో స్టాక్ బోర్డులే

దర్శనమిచ్చాయి. అయితే పెట్రోల్ ట్యాంకర్ల యజమానులు చివరకు సమ్మెను విరమిస్తున్నట్టు ప్రకటించడంతో కొంత ఊరట లభించింది. కానీ, రవాణా వాహనాల డ్రైవర్ల నిరసనలు కొనసాగుతుండటం గమనార్హం. వారి నిరసనలు ఇలాగే కొనసాగితే నిత్యావసరాల ధరలు కొండెక్కే ప్రమాదం ఉన్నది.

ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహితను ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన విషయం విదితమే. ఇక్కడే ప్రస్తుత సమస్యకు బీజం పడింది. భారతీయ న్యాయ సంహితలోని హిట్ అండ్ రన్ చట్టంలో కేంద్ర ప్రభుత్వం చేసిన కొన్ని మార్పుచేర్పులు ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్‌లో సమూల మార్పులు చేయాలని భావించిన మోదీ సర్కార్.. హిట్ అండ్ రన్ చట్టాన్ని సైతం మార్చింది. అనుకోని పరిస్థితుల్లో జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరైనా మరణిస్తే వాహనచోదకుడికి పదేండ్ల వరకు కారాగార శిక్ష విధించాలని ఆ చట్టాన్ని సవరించింది. దీంతో పాటు పరిస్థితులను బట్టి జరిమానా కూడా విధించాలనే నిబంధన పెట్టింది. గతంలో ఈ శిక్షా కాలం రెండేండ్లు మాత్రమే.హిట్ అండ్ రన్ చట్టం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకున్నదని భావిస్తున్న ట్రక్ డ్రైవర్లు నిరసనకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 31న పశ్చిమబెంగాల్‌లో జాతీయ రహదారులను దిగ్బంధం చేశారు. సుమారు రెండు గంటల పాటు ప్రధాన రహదారిపై టైర్లను కాల్చి నిరసన తెలిపారు. దీంతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. రెండో రోజైన సోమవారం నిరసనలు దేశమంతా వ్యాపించాయి. లారీలు, ట్రక్కులు, ప్రైవేటు బస్సుల డ్రైవర్లు తమ వాహనాలను రోడ్లపై అడ్డంగా నిలిపేయడంతో ప్రజలు నానా

అవస్థలు పడుతున్నారు. పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లు కూడా మొదట ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దేశవ్యాప్తంగా ఇంధన కొరత ఏర్పడింది. పెట్రోల్ దొరకదనే ప్రచారం నేపథ్యంలో బంకులకు జనాలు పోటెత్తారు. ఈ విషయంలో పునరాలోచించాలని ట్రక్ డ్రైవర్లు కేంద్రాన్ని మొదట అభ్యర్థించారు. అయితే వారి అభ్యర్థనను కేంద్రం పట్టించుకోలేదు. దీంతో డ్రైవర్లు అకస్మాత్తుగా రోడ్లెక్కారు. కొన్నిచోట్ల ప్రభుత్వ బస్సు డ్రైవర్లు, క్యాబ్ తదితర వాహనాల డ్రైవర్లు కూడా నిరసనల్లో పాల్గొంటున్నట్టు తెలుస్తున్నది. ప్రధానంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో నిరసనలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. దక్షిణాదిలో డ్రైవర్లు నిరసనల్లో పాల్గొంటున్నప్పటికీ ఉత్తరాదితో పోలిస్తే తీవ్రత కాస్త తక్కువగానే ఉన్నది.దేశంలో అతిపెద్దదైన ట్రక్కర్ల సంస్థ ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (ఏఐఎంటీసీ) సంయమనంతో ఉండాలని డ్రైవర్లను కోరినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. డ్రైవర్లు లేవనెత్తిన పలు అంశాలపై చర్చించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ చైర్మన్ బాల్ మల్కిత్‌సింగ్ విన్నవించారు. అయినప్పటికీ డ్రైవర్లు నిరసనకే మొగ్గుచూపడంతో రవాణా రంగం స్తంభించిపోయింది. ఇప్పటికే దేశంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి. తాజాగా ట్రక్ డ్రైవర్ల మెరుపు నిరసనలతో రవాణా వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దీని ప్రభావం ఇప్పటికే ఇంధన లభ్యతపై పడింది. లారీలు, ట్రక్కులు అందుబాటులో లేకపోవడంతో సరుకుల రవాణా నిలిచిపోయింది. పెరిగిన ధరల కారణంగా ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశ ప్రజలపై తాజా పరిస్థితులు మరింతగా భారాన్ని మోపే అవకాశం లేకపోలేదు. ఇదే అదనుగా, దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచే పన్నాగాలకు తెరలేపవచ్చు. అటువంటి పరిస్థితులు తలెత్తకముందే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఈ సమస్యనుపరిష్కరించాల్సిన అవసరం ఉన్నది.

# ఆర్థిక తీర్మానాలు!



డబ్బు ఎవరైనా సంపాదిస్తారు. ఆ డబ్బును ఎంత సమర్థంగా ఉపయోగించుకోగలం అన్నదే మన సంపద వృద్ధినినిర్ణయిస్తుంది. ఇందుకు ఆర్థిక నిపుణులు చెబుతున్న సూత్రాలు..ఆదాయం ఏడాదికి రూ. అయిదు లక్షల కంటే తక్కువ ఉంటే.. బడ్జెటింగ్ మీద మరింత దృష్టి పెట్టండి. అందుబాటులో ఉన్న డబ్బును పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా వాడుకునేందుకు ఈ విధానం ఉపయోగపడుతుంది. ఆదాయం తగినంతమాత్రంగానే ఉన్నప్పుడు 50-30-20 సూత్రం బాగా పనిచేస్తుంది. అంటే%ా% రాబడిలో 50 శాతం అద్దె, గ్యాస్ లాంటి అవసరాలకు ఉపయోగించాలిబీ 30 శాతం షాపింగ్, ప్రయాణాలు లాంటి ఇష్టాల కోసం ఖర్చు చేయాలిబీ 20 శాతం కచ్చితంగా పొదుపు చేయాలి. ఆ పొదుపులో కొంత భాగాన్ని ఎమర్జెన్సీ ఫండ్ కింద, మరికొంత దీర్ఘకాలిక పెట్టు బడులకు మళ్లించాలి.ఆదాయం రూ. 5-12 లక్షల లోపు ఉంటే.. అత్య వసర నిధి ఏర్పాటుతో పాటు ఈఎమ్ఐల చెల్లింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సకాలంలో వాయిదాలు చెల్లిస్తూ, క్రెడిట్ రేటింగ్ పెంచుకోవాలి.

రిస్క్ తక్కువగా ఉన్న మార్గాలను ఎంచుకుని వాటిలో పెట్టుబడులు పెట్టాలి. అన్నిటికంటే ముఖ్యంగా.. వార్షిక ఆదాయం మరింత పెంచుకుని, తర్వాత అంచెలోకి అడుగుపెట్టే ప్రయత్నం చేయాలి. నైపుణ్యాలకు పదును పెట్టుకోవడం ద్వారా మరింత మెరుగైన ఉపాధి వెతుక్కోవచ్చు. రాబడిని పెంచుకోనూవచ్చు.ఆదాయం రూ. 12-20 లక్షల లోపు ఉంటే, ఇంతకుముందు చెప్పుకొన్నట్టు ఎమర్జెన్సీ ఫండ్, పెట్టుబడులతో పాటుగా కొత్త రుణాల మీద దృష్టి పెట్టాలి. సమర్థంగా వినియోగించుకోగలిగితే అప్పు మనల్ని అందలాలు ఎక్కిస్తుంది. ఆ డబ్బుతో కొత్త వ్యాపారం చేయొచ్చు, ఉన్న వ్యాపారాన్ని విస్తరించుకోనూ వచ్చు. అయితే, ఈ అంచెలో ఉన్నవారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఆదాయం పెరిగినప్పుడు.. డబ్బు విలువ తగ్గినట్టు అనిపిస్తుంది. ఫలితంగా ఖర్చులు పెరుగుతాయి. ఖర్చుపెట్టే తీరూ మారుతుంది. వాటిని ఎప్పటికప్పుడు గమనించుకుంటూ ఉండాల్సిందే!

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# హృదయాన్ని హత్తుకునేలా 'శశివదనే' టీజర్

'పలాస 1978' ఫేం రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'శశివదనే. కోమలీ ప్రసాద్ కథనాయికగా నటిస్తుంది. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాను తెరకెక్కుతుండగా.. సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌తో పాటు మ్యూజికల్ అప్‌డేట్ ఇవ్వగా ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు.



# అతని నటన అద్భుతం..

గతంలో ఎప్పుడూ చూడని పర్‌ఫార్మెన్స్‌తో 'ఫైటర్' సినిమాలో మెప్పించింది బాలీవుడ్ భామ దీపికా పదుకోన్. హృతిక్‌రోషన్‌తో కలిసి నటించిన ఈ చిత్రంలో తనలోని విభిన్న నటీమణిని ఆవిష్కరించినందుకు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్‌పై గతంలో ఈ హాట్‌గాళ్ ఓ రేంజ్‌లో ప్రశంసల వర్షం కురిపించింది. ఆయన ఆలోచనా విధానం అద్భుతం అంటూ కొనియాడింది. అతను సృష్టించిన పాత్రలు ఆడియన్స్ హృదయాల్లో స్టిక్కర్లలా అతుక్కుపోతాయ్.. వాటిని పీక్కోవాలంటే రెండుమూడు రోజులైనా పడుతుంది' అంటూ తెగ పొగిడేసింది. రషెస్ చూస్తున్నప్పుడే గూజ్‌బంప్స్ వచ్చాయి. హాలీవుడ్ సినిమా చూస్తున్న అనుభూతి' కలిగిందని చెప్పుకొచ్చింది కూడా. తన మనసుకు హత్తుకునే యాక్టింగ్, డైరెక్షన్, పాత్రల చిత్రీకరణపై తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పే ఈ బాలీవుడ్ భామ తాజాగా ఓ అమెరికన్ నటుడి ప్రదర్శనకు ఫిదా అయింది. అమెరికన్ నటుడు బ్రాడ్లీ కూపర్ 'మాస్ట్రో' చిత్రంలో లియోనార్డ్ బెర్న్‌స్టెయిన్ పాత్ర పోషించిన విషయం విదితమే.





# తెలుగులో లేడీ ఓరియెంటెడ్ చిత్రం

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరిగా కొనసాగుతున్నది నయనతార. అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్ అని అభివర్ణిస్తారు. గత కొన్నేళ్లుగా మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుందీ భామ. దక్షిణాదిన అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయిక నయనతారే కావడం విశేషం. ఈ నేపథ్యంలో ఈ భామ తెలుగులో ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రాన్ని చేయబోతున్నట్లు తెలిసింది. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ సినిమా కోసం నయనతారకు భారీ పారితోషికాన్ని ఆఫర్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. కథలోని కొత్తదనం నచ్చడంతో నయనతార కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిగా ఉందని చెబుతున్నారు. అయితే ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన రావాల్సిందే అంటున్నారు. ప్రస్తుతం నయనతార తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉంది.

# 1980నాటి ప్రేమకథ

అగ్ర నటుడు నాగార్జున కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'నా సామిరంగా'. విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ సినిమాలో భాస్కర్‌గా రాజ్‌తరుణ్ పాత్రను పరిచయం చేస్తూ గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో రాజ్‌తరుణ్, రుక్సార్ ధిల్లాన్ జోడీ ఆకర్షణీయంగా కనిపించారు.



# చిరునవ్వుతో మెస్మరైజ్ చేస్తున్న జారా యాస్మిన్..

# ప్రజాపాలనతోనే అన్ని వర్గాల అభివృద్ధి...

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి.



నంగునూరు అక్షిత ప్రతినిధి

కాంగ్రెస్ ప్రజాపాలనతోనే అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. గురువారం నంగునూర్ మండలం వెంకటాపూర్, రాంపూర్, నర్మెట, ఖానాపూర్, గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. తహసీల్దార్ అనీల్ కుమార్, ఎంపీడీఓ వేణుగోపాల్ రావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం దేవులపల్లి యాదగిరి మాట్లాడుతు ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందనిపార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, సెక్రెటరీలు, వార్డ్ మెంబర్స్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పేట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ చెలికాని యాదగిరి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎంపీటీసీ లు , శివప్రసాద్ గౌడ్,బండి రాజేష్, మోతేకాని కనకయ్య, తిరుపతి, బాలరాజ్,దేవులపల్లి శ్రీనివాస్,పర్శరాములుతో పాటు వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటా- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ ఉద్యమకారుడు కేవి క్రిష్ణారావు ఇంట్లో తేనీటివిందులో తుమ్మల



ఖమ్మం/అక్షిత బ్యూరో :

తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.నిన్న ఖమ్మం నగరం రాపర్తి నగర్ 58 వ డివిజన్ వివేకానంద కాలనీలో ఉన్న తెలంగాణ ఉద్యమకారుల పోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు (ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు )స్వగృహానికి విచ్చేసి తేనేటి విందును ఆస్వాదించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తుపెట్టుకుని ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలో వెన్నంటి ఉండి కాపడుకుంటూ వస్తానన్నారు.స్థానికంగా ఉన్న డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తానని హామీ ఇచ్చారు.వారి స్వగృహానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ కెవి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గెలిచిన తర్వాత మమ్మల్ని గుర్తించుకుని ప్రత్యేకంగా మా స్వగృహానికి రావడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు ప్రముఖ వైద్యులు వివిధ కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మెడికల్ రిప్రజెంట్లు మరియు స్థానిక డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# పల్లవి అనాధ ఆశ్రమంలో ఘనంగా. ఎమ్మెల్సీ.శంబిపూర్ రాజు జన్మదిన వేడుకలు...

మేడ్చల్, అక్షిత బ్యూరో : దుండిగల్ పురపాలక పరది. మంగళవారం ఉద్యమ నేత.ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు జన్మదిన వేడుకలు. సందర్భంగా. దుండిగల్ పల్లవి ఆశ్రమంలో అన్వేని రమేష్ బిఆర్ఎస్ నేత.ఆధ్వర్యంలో ఆశ్రమంలో కేక్ కట్ చేయించి అన్నదానం కార్యక్రమం.పట్టారు. అందులో భాగంగా అనాధలకు దుప్పట్లు అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనాధ ఆశ్రమంలోని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు బర్త్డే ల సందర్భంగా. కేక్ కట్ చేయించి అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పల్లవి ఆశ్రమం నిర్వాహకురాలు శ్రీదేవి. శ్రీనివాస్ వెంకటేష్ చిన్నయ్య మల్లేష్ స్వామి సాగర్ నరేష్ వినయ్ శేఖర్ వసంత్ రాధాకృష్ణ రమణయ్య తదితరులు పాల్గొన్నారు..





# అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.గురువారం నగరంలోని 49వ డివిజన్ రామాలయం వద్ద నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీలకు దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని అన్నారు.28 డిసెంబర్ నుండి జనవరి 6 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి దరఖాస్తుల స్వీకరణ చేస్తామని ప్రజాపాలన సభ రోజున వీలుకాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని తమ దరఖాస్తును జనవరి 6 లోపు తమ తమ గ్రామపంచాయితీ కార్యాలయాలు వార్డు కార్యాలయాల్లో అధికారులకు అందజేయాలని మంత్రి అన్నారు.ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో గుర్తించబడిన కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 5 లక్షల పరిమితిని పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.మిగతా పథకాలు అమలు చేయడానికి మీరు ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటింటికి వస్తాయని ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ సంపద అట్టడుగు వర్గాలకు అందించేందుకు ప్రజాపాలన చేపట్టడం జరిగిందని ప్రభుత్వ ఫలాలు అందరికి అందుతాయని అన్నారు.ఈ సందర్భంగా దరఖాస్తు సమర్పణకు వచ్చిన ప్రజలతో ఏ ఏ పథకాల కొరకు దరఖాస్తు చేసింది అడిగి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాల అమలు చేస్తుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి పట్టణ ఏసీపీ హరికృష్ణ స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ వసూళ్ల దందా

వాజేడు మండలం మండపాక పోడు భూమి గుడిసెల్లో ఘటన

పేరుకు 2000 రూపాయలు వసూలు చేస్తున్న సిపిఎం నాయకులు

ఎనిమిదవ తేదీ వరకు అందరూ డబ్బులు జమ చేయాలంటూ అల్టిమేటం

పేదల పార్టీ అనుకుంటే పేదల కడుపు కొట్టే పార్టీగా మారిన వాజేడు సిపిఎం

కేసుల బూచి చూపి వసూళ్లకు పాల్పడుతున్న వైనం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకుడు పేదలను వాడు వీడు అంటూ సంబోధన

గుడిసె వాసులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటున్న వాజేడు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు

అక్షిత న్యూస్ వాజేడు

వాజేడు మండలం గోదావరి పరివాహక ప్రాంతం కావడం వలన ప్రతి సంవత్సరం సీజన్లో వచ్చే వరదల కారణంగా ముంపు ప్రాంతాల్లో ప్రజలు వరదల సమయంలో ప్రాణాలు అరచేతిలో పట్టుకొని బ్రతుకుతున్న సందర్భాలు చాలానే ఉన్నాయి ఇట్టి సందర్భాన్ని గమనించి వాజేడు సిపిఎం పార్టీ పేదవాళ్లను ఆదుకోవాలని సదుద్దేశంతో మండపాక లోని రెవెన్యూ భూమి 69 ఎకరాల లో మండలంలోని పేద ప్రజలు వరద ముంపు గ్రామాల ప్రజల సహకారంతో ఎర్రజెండా ముందు నడపగా గుడిసెలు వేపించే కార్యక్రమం మొదలుపెట్టి గుడిసెలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు స్థలాల కోసం వేయించారు పోడు భూమి శుభ్రం చేసి గుడిసెలు వేసుకున్న గుడిశవాసులు అప్పటినుండి కొంతమంది అక్కడే నివాసం ఉంటున్నారు కానీ మిగతావారు ప్రస్తుతం నివాస గ్రామాలలో వారి వారి వ్యవసాయ పనులు చేసుకుంటూ బిజీగా గడుపుతున్నారు మండలంలోని వివిధ గ్రామాల నుండి గుడిసెలు వేసుకున్న వారిలో రెండు వేల గుడిసెల వరకు ఉండగా అతికొద్ది మంది అక్కడ నివాసం ఉండడంతో ఎలాగైనా అందరి నుండి డబ్బులు వసూలు చేయాలన్న దుర్బుద్ధి సిపిఎం పార్టీ నాయకులలో కలగడంతో అదే అదనుగా గుడిసెలు వేసుకున్న సందర్భంలో వాజేడు లో గుడిసె వాసులపై కేసులు అయ్యాయి అంటూ భూమి మనకు దక్కాలంటే సర్వేరు మనకు



కొలిచినప్పుడు ఆయనకు ఎంతో కొంత ముట్ట చెప్పాలి కనుక కేసులైన వారిని విడిపించాలి కనుక ఇక్కడ ఇంటి స్థలం కావాలన్న వారు కొట్టుకున్న వారు ప్రతి ఒక్కరు 2000 రూపాయలు జమ చేయాలి అంటూ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు ఇప్పటివరకు పది లక్షల రూపాయలు వసూలు చేశారంటూ మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నాయకుడు పేద ప్రజల మీద కనీసం గౌరవం లేకుండా వచ్చిన వాడు రానివాడు అంటూ సంబోధించడం విస్మయానికి గురిచేస్తుంది అంటున్నారు స్థానికంగా ఉన్న ప్రజలు జనవరి 8వ తేదీ లాస్ట్ డేట్ అంటూ ఆలోపు మీరు రెండు వేల రూపాయలు జమ చేయకపోతే మీకు ఇక్కడ భూమి దక్కకుండా చేస్తామని సిపిఎం పార్టీ నాయకులు వారి సొంత భూమి ఇచ్చినట్టు మాట్లాడుతుండడం కొంత విడ్డూరానికి గురి చేస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు వాజేడు మండలంలో గుడిసె వాసులపై కేసు అయ్యిందంటూ మభ్య పెడుతున్న విషయం స్థానిక మీడియాకు తెలియడంతో చరవాణిలో వాజేడు ఎస్సై వెంకటేశ్వరావుని వివరణ కోరగా గుడిసె వాసులపై ఎటువంటి కేసులు నమోదు చేయలేదని ఇప్పటివరకు ఆ విషయమే మా దగ్గరికి రాలేదని డబ్బులు వసూలు చేస్తున్న విషయం మాదాకా కూడా వచ్చింది కానీ సమగ్రమైన సమాచారం లేదు అన్నారు అమాయకులైన పేద ప్రజలను మండపాకలో గుడిసెల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులపై చర్యలు తీసుకుని పేద ప్రజల డబ్బు తిరిగి చెల్లించాలని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని గోదావరి ముంపు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల పరిశీలన - సర్పంచ్ లీలాప్రియ నాగేష్

నాంపల్లి, అక్షిత న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం గ్యారంటీల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గురువారం నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.ఈ కార్యమానికి స్థానిక సర్పంచ్ బుషిపాక లీలా ప్రియ నగేష్ హాజరై ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలించారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులకే ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చూసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు సభ్యులు, స్థానికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# డిప్యూటీ సీఎం ని కలిసిన కొత్త కురుమ శివకుమార్



రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని టి పి సి సి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కురుమ శివకుమార్ గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి ... జడ్పిటిసి మహిపాల్

రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:


కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని పెత్తుల్లా గ్రామంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతిగళ్ళ మహిపాల్. ఈ సందర్భంగా భూపతి గళ్ళ మహిపాల్ మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి చేయుత పథకాల లబ్ధి కొరకు ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, ఏఈ ఇంద్రసేనారెడ్డి, గ్రామ సర్పంచ్ చిలకల యాదగిరి, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 5 జనవరి 2024 పేజీలు : 8

## తుమ్మల నోట పాలేరు మాట



వార్త 2లో

# సీఎంఆర్ లక్ష్యాన్ని అధిగమించాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రైస్ మిల్లర్లు గడువు లోగా కస్టమ్ రైస్ మిల్లింగ్ (సీఎంఆర్)ను పూర్తి చేసి పౌసరఫరాలశాఖకు చెల్లించే బియ్యం ఎఫ్సీఐ గోదాములకు తరలించాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ భవనంలో మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 31 లోగా ఆయా రైస్ మిల్లులకు ఇచ్చిన సిఎంఆర్ లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేసి చెల్లించాలని కోరారు. మిల్లర్లు గడువులోగా సీఎంఆర్ చెల్లించకపోతే చర్యలు తప్పవు అన్నారు. సమావేశంలో నల్గొండ జిల్లా పౌసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌసరఫరాల ...మిగతా 2లో



## ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం... ఎమ్మెల్యే అరికెపూడి

వార్త 8లో



## అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

వార్త 6లో

# పారదర్శకంగా పథకాల అమలు చేస్తాం: ఎమ్మెల్యే

**అక్షిత, చిట్యాల**

నకిరేకల్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో జరిగిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్ర మానికి ఆయన హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో సరిపడా నిధులు లేక అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయా యన్నారు. గ్రామాల్లో కేవలం శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలే దర్శనమిస్తున్నాయి తప్పా చేసిన పనులు ఏమి కనిపించడం లేదని ఎద్దేవ చేశారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.





## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యావేత్త

వార్త 8లో



## ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి స్వాగతం పలికిన విద్యుత్ ఉద్యోగులు

వార్త 2లో



## అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

వార్త 8లో

# తుమ్మల నోట పాలేరు మాట





## -సాగునీటి సమీక్ష లో- పాలేరు పై తుమ్మల మమకారం -సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్- ఖమ్మం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

సీతారామప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలతో పాలేరు ప్రజల పాదాలు కడుగుతాఅని తుమ్మల అన్న మాట తుమ్మల ఖమ్మం నియోజకవర్గము వెళ్ళినా పాలేరు ప్రజలను మరిచినట్టులేదు. నిన్న జరిగిన సాగునీటి సమీక్ష లో ఇతర ప్రాజెక్టులతో పాటు ప్రదానంగా సీతారామ ప్రాజెక్టు పై పూర్తి స్థాయిలో సమీక్ష చేశారు.గడిచిన ఐదు సంవత్సరాలుగా ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తోంది అని ఇప్పటి వరకు 7000 కోట్లు ఖర్చు అయినప్పటికి ఏడు ఎకరాల కు నీరు ఇవ్వలేక పోయారని ఇది పాలేరు రిజర్వాయర్ కు లింకు ఇచ్చినప్పుడే ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యం నెరవేరుతుంది అని తుమ్మల అధికారులను అప్రమత్తం చేశారు.పాలేరు ప్రజలకు ఇచ్చిన మాట మరోమారు అధికారులవద్ద ప్రస్తావించి ప్రజలకు తానిచ్చిన మాట నిలబెట్టుకొనే నికాసైన నాయకుడిగా నిరూపించుకొన్నారు.సాగర్ జలాలు రాకపోయినా సకాలంలో వర్షాలు కురువకపోయినా ఆకేరు ఎండినా పాలేరు రిజర్వాయర్ నీటితో నిండుగా ఉండాలి అంటే దిగువన ఉన్న గోదావరి జలాలను ఎగువకు ఎత్తిపోసి సితారామప్రాజెక్ట్ ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపటమే ఏకైక మార్గం గా భావించిన తుమ్మల సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు ప్రజల పాదాలు కడుగు తానని మాట ఇచ్చారు.పాలేరు ప్రజలు గతంలో మాట తప్పినా తుమ్మల తన మాటకు కట్టుబడి ఉన్నారని పాలేరు ప్రజలను మరువకుండా పనిచేస్తున్నారు అని పాలేరు ప్రజలు అనుకొంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు త్రాగునీరు శాశ్విత పరిష్కారానికి గోదావరి జలాలే ఏకైక మార్గమని భావించి న తుమ్మల తన రాజకీయ జీవిత లక్ష్యంగా తలచి 7లక్షల ఎకరాలకు ఆయకట్టు 3లక్షల ఎకరాలకు స్థిరీకరణ తో వెరసి 10 లక్షల ఎకరాల కు గోదావరి నీటితో రైతుల పొలాల్లోకి నీటిని మళ్ళించడానికి సుమారు 15000 వేల కోట్ల అంచనాలతో సీతారామ ప్రాజెక్టు ను తుమ్మల పట్టుబట్టి రూపొందించిన విషయం విధితమే.ఈ ప్రాజెక్టు నత్తనడక నడుస్తున్న తీరు తుమ్మలను కలిచివేసింది.ఈప్రాజెక్ట్ పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల కళ్ళలో ఆనందం చూసి నారాజకీయ జీవితం పరిపక్వత చెందేలా ముగించాలని తన సన్నిహితులవద్ద ప్రస్తావన చేస్తున్న తుమ్మల అవకాశం దొరికిన ప్పుడల్లా జిల్లా అభివృద్ధి కి పాటుపడుతు జిల్లా అభివృద్ధి ప్రదాతగా పేరు తెచ్చుకొన్నారు. శాఖ ఏదైనా మంత్రి పదవి వచ్చినప్పుడల్లా ఆ మంత్రుత్వ శాఖకు వన్నే తెస్తూనే సాగు నీటిపై దృష్టి సాధిస్తు తాను రైతు పక్షపాతినని నిరూపించుకొనేవారు తుమ్మల.యాదృచ్ఛికంగా ఆ రైతు శాఖ ఇప్పుడు వరించినా ఆరైతుకు కావల్సిన నీటిని మరువక పోవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం లో ఆనందం కలుగుతుంది.తుమ్మల తన రాజకీయ జీవిత లక్ష్యం సీతారామ ప్రాజెక్టు సకాలంలో పూర్తి కావలిఅని ఖమ్మం జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.ఇది పూర్తి కావడాని భద్రాచలం సీతారామచంద్ర మూర్తి తుమ్మలకు అపారశక్తిని ఇవ్వాలని ఆశిద్దాం.

# విద్యారంగ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యారంగ సమస్యలను రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే బిఎల్అర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉందని సమస్యలన్ని, ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావిస్తానన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాసరెడ్డి, అడావత్ చిన వెంకన్న, చంద్రశేఖర్,మండల శాఖ బాధ్యులు వేదశ్రీ, కట్ల మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, సామ సైదులు, దాశివ, కే.నాగయ్య, పులి సత్యనారాయణ,శ్యాంకుమార్, కోట నాయక్, నెహ్రు, ప్రశాంతి, హరిణి, శాంతాబాయి పాల్గొన్నారు.



# ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి స్వాగతం పలికిన విద్యుత్ ఉద్యోగులు

**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ములుగు జిల్లాకు మొదటిసారి వస్తున్న సందర్భంగా ములుగు జిల్లా ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ విద్యుత్ కార్మిక నాయకులు,డి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.మండలంలోని పసరా గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు.మరి కొన్ని రోజుల్లోఆసియా ఖండంలోఅతిపెద్ద జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తామని తెలిపారు. ఎక్కడ ఏ చిన్న పొరపాట్లు జరగకుండా ప్రమాదాలు జరగకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.డైరెక్టర్ ప్రాజెక్ట్స్ మోహన్ రెడ్డి , సిజిఎం ప్రాజెక్ట్స్ మోహన్ రావు , భూపాలపల్లి ఎస్ఈ మల్చూర్ నాయక్ , సివిల్ ఇఈ వేంకటేషన్, ములుగు ఆపరేషన్ డిఇ నాగేశ్వర్ రావు , డిఇ ప్రోట్క్షన్ జై శంకర్ మరియు ఏడిఈలు , ఏఇలు , సబ్ ఇంజనీర్, యూనియన్ నాయకులు ఉదయ భాస్కర్, కోడెల సత్యనారాయణ,డివిజన్ నాయకులు రాజేష్, ఎం వేణు,విష్ణుతదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యాన్ని అధిగమించాలి

(మొదటి పేజీ తరువాయి)



సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, మిర్యాలగూడ ఆర్డీఓ బిచెన్నయ్య, పౌసరఫరాలశాఖ డిప్యూటీ తహసిల్దార్ జావీద్, ఆర్ఐ సురేందర్ సింగ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరిబాబి, అసోసియేషన్ నాయకులు అంతయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ ఎఫ్సిఐ గోదాములు పరిశీలించారు.

# ఘనంగా శ్రీఅనగాష్టమి వ్రతములు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో గురువారం శ్రీ అనఘాష్టమి వ్రతములు సామూహికంగా నిర్వహించారు. పట్టణం పరిసర ప్రాంతాల మహిళలు తరలివచ్చి వ్రతములో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జానకి రాముడు, అంజిబాబు విక్రమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు



# పేదల సంక్షేమం కోసమే ప్రజా పాలన ...ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

పేదలఅభివృద్ధిసంక్షేమంకోసమే ప్రజాపాలన అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం వేములపల్లిమండల కేంద్రం తోపాటు శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం అరు గ్యారెంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసంకాంగ్రెస్ పార్టీనిరంతరం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించారని కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కురుపయ్య, సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, ఎంపిటిసిలు చలబట్ల చైతన్య, పల్లా వీరయ్య, ఉప సర్పంచ్ అమిరెడ్డి పద్మ శేఖర్ రెడ్డి, ఉగ్గే మునిశ్వర్ రావు,ఎంపీడీవో అవిరేండ్ల జానయ్య, నాయబ్ తహసీలదారు నిర్మలదేవి, పంచాయితీ కార్యదర్శి గజగంటి శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కురుపయ్య, మాజీ సర్పంచ్ రేగటి రవీందర్ రెడ్డి, నాగవల్లి మధు, రావు ఎల్లారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పుట్టల శ్రీను, పుట్టల పెద్ద వెంకన్న, దైదగిరి, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి ప్రజాపాలనను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మండలకేంద్రమైన వేములపల్లి గ్రామ పంచాయితీ లో నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ ల దరఖాస్తు కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ లకు ప్రజలు చేస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను స్వీకరించి తహశీల్దార్ కార్యాలయయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మండల తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీఓ అవిరెండ్ల జానయ్య, పంచాయితీ కార్యదర్శి గజగంటి శ్రావణ్ కుమార్, తదతరులు పాల్గొన్నారు.

## కారు దిగుతున్న బిఆర్ఎస్ నాయకులు

### రావులపెంటలో వార్డుమెంబర్ తో పాటు 20 మంది రాజీనామా



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో మండలంలోని రావులపెంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాల పర్వం మొదలయింది. మొన్నటికి మొన్న ఇదే గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పిండి సతీష్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.గురువారం రావులపెంట గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ తొమ్మిదవ వార్డు సభ్యుడు రేవెల్లి రామచంద్ర వ్యక్తిగత కారణాల వల్ల వార్డు సభ్యుడి పదవి తోపాటు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఎంపీడీవోకు సమర్పించి తన వార్డు మెంబర్ పదవినిరద్దుచేయవలసిందిగా కోరినట్లు తెలిపారు.ఆయనతో పాటు మరో 20 మంది బిఅర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.

## ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు సన్మానం

**మరిపెడ, అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో 55 మంది ఎస్ఎఫ్ఐ నాయకులు మరిపెడ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతు ప్రజలకు పెన్షన్స్ పెంచిన విధంగా విద్యార్థులకు కూడా స్కాలర్షిప్స్ ఫీజు రియాబర్మెంటు, మెస్ కాస్మోటిక్ చార్జెస్ పెంచాలని, ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుమ్మరి కుంట్ల రమేష్, ఆర్యన్, సునీల్ ,సాయి ప్రదీప్ ,మోహన్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## దరఖాస్తులను తప్పులు లేకుండా డేటా నమోదు చేయాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజాపాలన ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తులను జాగ్రత్తగా ,తప్పులు లేకుండా డేటా నమోదు చేయాలని ఇంఛార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్ర మంలో భాగంగా గురువారం నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు,ఎం.పి. డి. ఓ లు,తహశీల్దార్ లు,మున్సిపల్ కమిషనర్ లు,ఇతర అధికారులతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు.మండలం యూనిట్ గా అన్ని దరఖాస్తులు నేటి(5 వ తేదీ) నుండి ప్రజా పాలన గ్రామ,వార్డ్ సభలు నిర్వహిస్తున్న టీమ్ లీడర్ లు ఎం.పి.డి. ఓ.లు,మున్సిపల్ కమిషనర్ లులు డేటా ఎంట్రీ నమోదు చేయాలని అన్నారు. తహశీల్దార్ లు ,మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, నియోజక వర్గంలో నియోజక వర్గ ప్రత్యేక అధికారులు మానిటర్ చేయాలని సూచించారు.మండలం లో ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రమే డేటా ఎంట్రీ నిర్వహించాలని, ఇందుకు మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలు,కంప్యూటర్ ఆపరేటర్ లను వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఇందుకుగాను మండలంలో ఏ ఏ శాఖలో ఎన్ని కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయి? ఎంత మంది కంప్యూటర్ ఆపరేటర్లు అందుబాటులో ఉన్నారు? వంటి వివరాలు సేకరించాలని, అప్లికేషన్లన్నీటిని నిర్దేశించిన సమయంలో గా డేటా ఎంటర్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. డేటా ఎంట్రీ జనవరి 17 లోగా పూర్తి చేయాలని,డేటా ఎంట్రీ చేయడం తో పాటు స్టో ర్ చేయాలని అన్నారు.డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు నేడు శిక్షణా నిర్వహించి డేటా ఎంట్రీ చేయడం పై అవగాహన కలిగించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఫిజియో పెయిన్ రిలీఫ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

**మరిపెడ, అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మండల కేంద్రంలోని స్వామి హాస్పిటల్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గ ఫిజియో పెయిన్ రిలీఫ్ సెంటర్ ను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియో సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు ,వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి ,షేక్ అఫ్జల్, షేక్ తాజుద్దీన్ ,షేక్ ఖలీల్ ,షేక్ ఖాదర్, ఎండి అప్సర్ ,గుగులోతు రవి నాయక్ ,గుగులోతూ నాన్య నాయక్,మూడ్ శ్రీకుమార్ , గుగులోతు విష్ణు , గంగయ్య, రవికాంత్ , వెంకన్న,మాజీ వార్డ్ మెంబర్ గుండగాని వెంకన్న ,గుండగాని వేణు,రాజు ,బీసీ యాకయ్య ,మక్బుల్, టి మహేష్ ,వీరన్న ,వెంకన్న ,నవీన్ తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై జనవరి 15తర్వాత ఉన్నతస్థాయి సమావేశం

## –ఐజేయూ, టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జర్నలిస్టుల ఇంటి స్థలాలు, సంక్షేమ చర్యలకు సంబంధించి జనవరి 15తర్వాత ఒకరోజు సంబంధిత ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఐజేయూ, టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ఐజేయూ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీల నేతృత్వంలో ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కె.రాంనారాయణలతో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయ్యి జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై చర్చించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వాలు ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, మెమోలను సేకరించాలని, అలాగే వాటి ద్వారా ఇచ్చిన స్థలాల వివరాలు, స్వాదీనం చేయకుండా ఉన్న స్థలాల వివరాలు, ఇకముందు ఇవ్వడానికి అనువైన స్థలాలను నిర్ధిష్టంగా పేర్కొంటూ నివేదికలు పంపించాలని రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రతినిధి బృందానికి మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల విషయమై జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కూడా గడిచిన రెండు దశాబ్దాలుగా ఇంటి స్థలాలు ఇవ్వనందున జర్నలిస్టులు అధిక సంఖ్యలో ఉన్నారనే విషయాన్ని ప్రతినిధి బృందం మంత్రి దృష్టికి తీసుకెళ్ళింది. వీటితో పాటు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న జవహర్ లాల్ నెహ్రు జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విషయాన్ని ఐజేయూ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి ప్రస్థావించగా, ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, ముఖ్యమంత్రితో చర్చించి తప్పని సరిగా





పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నివేశన స్థలాలు, ఇతర సంక్షేమ చర్యలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై ఒక విధానపరమైన ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలపై టీయూడబ్ల్యూజే ఇచ్చిన 3పేజీల వివరణాత్మక వినతి పత్రాన్ని కులంకశంగా చదివి చర్చించిన మంత్రికి ప్రతినిధి బృందం కృత్షతలు తెలిపింది.

# అభయ హస్తం గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరణ

## మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**




ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం గ్యారంటీ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా పాలన లో భాగంగా నల్గొండ మున్సిపాల్టీ లో ప్రతిరోజు ఆరు వార్డులలో వార్డ్ సభ లు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బుధవారం జనవరి 4, 2024 రోజున వార్డ్ నెం. 31 వార్డ్ నెం. 32 వార్డ్ నెం.33, వార్డ్ నెం.34, వార్డ్ నెం. 35 వార్డ్ నెం. 36 వార్డులలో వార్డు సభ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు గారు వార్డ్ నెం.31 చిల్డ్రన్స్ పార్క్, శ్రీనగర్




కాలనీ దగ్గర నిర్వహించిన ప్రజాసభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . అదేవిధంగా వార్డ్ నెం.32, శ్రీనగర్ కాలనీ పార్క్, వార్డ్ నెం.33, కమ్యూనిటీ హాల్, తిరుమల నగర్, వార్డ్ నెం.34, కమ్యూనిటీ హాల్, వి.టి కాలనీ, వార్డ్ నెం. 35 కమ్యూనిటీ హాల్, పద్మానగర్ మరియు వార్డ్ నెం.36 హనుమాన్ నగర్ లలో వార్డు సభ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డ్ ఆఫీసర్లు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ నెల 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డ్ ప్రజలు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అంధుల అక్షర ప్రదాత లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు










**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అందుల అక్షర ప్రదాత లూయి బ్రెయిలీ 215 జన్మదిన వేడుకలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి కె.వి. కృష్ణవేణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిణి కాళిందిని లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ తను 175 ఏళ్ల క్రితం చనిపోయినప్పటికీ అంద సమాజం కోసం ముందుచూపుతో ఆలోచించడం వారి పట్ల నిబద్ద త స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు తన కంటి చూపును కోల్పోయినప్పటికీ సమాజం పట్ల ముందు చూపుతో ఆలోచించడం తన యొక్క జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని వివాహ ప్రోత్సాహకాలు బస్పాసులు పెన్షన్లు మొదలగు సదుపాయాలను, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ అంద ఉద్యోగికి బాలయ్యకు సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు క్రాంతి కుమార్ సైదులు మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ సిబ్బంది శ్రీహరి వెంకటరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ముఖ్యమంత్రిని కలిసిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల,జనవరి 4 అక్షిత ప్రతినిధి:**

బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను పరామర్శించడానికి, గురువారం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే లు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డిలు. తదనంతరం జగన్ తో కలిసి కెసిఆర్ ఇంటికి బయలుదేరారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి:

## కె జి కె ఎస్. గౌడ, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకుల విజ్ఞప్తి




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో పాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గౌడ, కల్లుగీత కార్మికుల సంఘ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జనగామ జిల్లా కేంద్రంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములు, కె జి కే ఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యాధండ్ల పరంధామ, మాచర్ల రఘురాములు ,మార్క ఉపేందర్, బైరగోని వెంకటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గూడ రవీందర్, జిల్లా నాయకులు బాల్నే కార్తీక్, బండపల్లి శంకరయ్య, సుదగాని సంజీవ గౌడ్, నామాల శ్రీనివాస్, దూడల సిద్దయ్య గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్న పరశురాములు మాట్లాడుతు జనగామ జిల్లా కేంద్రంలో 5 ఎకరాల భూమి ని ఇచ్చి అందులో సర్దార్ సర్వాయి పాపన్న పేరు మీద మ్యూజియం ఏర్పాటు చేసి ఈ తరానికి ఆయన చరిత్రని తెలిసే విధానంగా చేయాలని కోరారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా గా పేరు మారుస్తామని చెప్పారు .వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు గ్రామపంచాయతీ తీర్మానం ఆధారంగా ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు 30 రోజుల లోపు ఇస్తామన్నారు. పెన్షన్ ప్రస్తుతం ఇస్తున్న గీత కార్మికులతో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి 4,000లు చేయూత పెన్షన్ ఇస్తామని, బెల్ట్ షాపులు రద్దు చేస్తామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వాటిని అమలు చేయాలని వారు కోరారు. అలాగేగీత కార్మికుల ఉపాధి మెరుగుపరచడం, కార్పొరేషన్ ని కి తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయడం, వృత్తిలో ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం%జష్ట్ర% వెంటనే ఇవ్వాలని, ప్రతి గ్రామానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థినీ విద్యార్థులకు మహిళల చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్ ఐ రామ్మోహన్

**చేర్యాల,జనవరి 4 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ వికాస్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై మరియు బాల్య వివాహాల , ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తదితర అంశాలపై గురువారం చేర్యాల ఎస్ ఐ రామ్మోహన్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చేర్యాల ఎస్ఐ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బాల బాలికల రక్షణ మహిళల రక్షణ గురించి ఈ కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల మరియు బాలికల రక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మహిళలు ఎవరైనా మానసికంగా శారీరకంగా గృహహింసకు గురైతే వెంటనే మహిళా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. స్కూల్లో గాని కాలేజీలో కానీ విద్యార్థినులను మరియు మహిళలను ఎవరైనా సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.విద్యార్థి దశలో ఉన్నతంగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని,అలాగే కన్న తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని సూచించారు. ఎవరైనా వేధించి వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498,మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఎలియాస్, అధ్యాపకులు, సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో 1,446 దరఖాస్తులు...ఎంపిడిఒ జ్యోతిలక్ష్మి




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోనీ ఐదు గ్రామాల్లో ఆరో రోజు గురువారం జరిగిన ప్రజాపాలనకు 1,446 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. మండలంలోని దొండ వారిగుడెం గ్రామపంచాయితీలో జరిగిన ప్రజాపాలన నిర్వహణ అధికారులైన తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఏఈ ఆదినారాయణ261 దరఖాస్తులు స్వీకరించారు, జప్తివీరప్పగూడెంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏఇ ఉమామహేశ్వరిలు 395 దరఖాస్తులు, జేత్యా తండాలో లో సూపరింటండెంట్ పి. కరుణాకర్ రావు, ఎపిఓ కళావతి 170 దరఖాస్తులు, కాల్వపల్లీలో ఎంపిఓ టి. వీరారెడ్డి, డిటి రఘులు 300దరఖాస్తులు తీసుకున్నారు, కాల్వపల్లి తండాలోలో 320 దరఖాస్తులను ఏఇ మౌనిక, ఎపిఓ కృష్ణమూర్తి స్వీకరించారనీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారని తెలిపారు.

# ప్రజా పాలన భేష్

## ప్రజా పాలనలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

భువనగిరి పట్టణంలోని 9,12,35,6 వార్డులలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించడానికి ఈనెల 6 తేదీ వరకు నిర్వహిస్తున్నామని అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని ప్రజల వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారని,ఇచ్చిన హామీలను నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

- వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడ
- దిక్కులేని వ్యక్తికి ఉచితంగా వైద్యం
- పవన్ సాయి హాస్పిటల్ యాజమాన్యం కి ప్రశంసలు
- ఇలాంటి వైద్యంతో ప్రజల గుండెల్లో నిలిచారు
- వ్యాపార వేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ ప్రశంస





నకిరేకల్ అక్షిత ప్రతినిధి

అరుదైన చికిత్స చేసి విజయవంతం చేసి, వ్యక్తి ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడ ఉన్నట్టు సమాచారం. విశేషం ఏమిటంటే ఈ వ్యక్తి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కాకపోవడం తో బతుకుదెరువు కోసమే వచ్చి ఇలా అవ్వడంతో యాజమాన్యమే ఉచితంగా ఈ శస్త్ర చికిత్స అందించారు. పూర్తి వివరాలలోకి వెళ్లితే అస్సాం రాష్ట్రానికి చెందిన ఒక యువకుడు షాహీరోల్ ఇస్లాం అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల కేంద్రంలో ఒక కట్టేకోత మిషన్ సంబందించిన పనిలో రోజువారీ పనులలో భాగంగా పని చేస్తున్న క్రమంలో రంపం చెయ్యికి తగిలి చెయ్యి రెండు భాగాలుగా అయింది. ఆ వ్యక్తిని వెంటనే నాగోల్ అల్కాపురి లో ఉన్న పవన్ సాయి హాస్పటల్ కి తరలించారు. వెంటనే ఆ హాస్పటల్ యాజమాన్యం చోరువ తీసుకుని హాస్పటల్ ఎండీ. డాక్టర్ అలెటీ శ్రీనివాస్ గౌడ్, రాజ్ కిరణ్, శశిధర్ ముగ్గురు డాక్టర్లు 8గంటల పాటు శ్రమించి ఆపరేషన్ ను విజయవంతం చేశారు. ప్రస్తుతం ఆ వ్యక్తి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు సమాచారం అందించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతం అవ్వడం సంతోషంగా ఉన్నదని, ఎంత కష్టపడినా కొద్ది మందికి మాత్రమే విజయవంతం అవుతాయని తెలిపారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న డాక్టర్ల కు, టెక్నీషియన్ లకి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## ఇలాంటి వైద్యంతో ప్రజల గుండెల్లో నిలిచారు

పవన్ సాయి హాస్పటల్ ఎండీ, యాజమాన్యం ఇలాంటి అరుదైన చికిత్స చేసి ప్రజల ప్రాణాలకి అండగా ఉంటున్నందుకు ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకున్నారనీ వ్యాపార వేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ ప్రశంసించారు. ప్రజలు చాలా మంది ఎన్నో రకాల ప్రమాదాలకు గురై, డబ్బులు లేకపోతే కూడా వెనుకకి పంపకుండా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి ఉచిత వైద్యం అందజేయడం సంతోషకరమైన విషయం అని కొనియాడారు. ఇలాంటి ఘటనలు గౌడ కులస్తుల ఎంతో మంది తాడి చెట్టు మీద నుండి కింద పడి చావు బతుకుల మధ్య కొట్టుకుంటున్న వారికి కూడా ఇలా సహాయ సహకారాలు అందజేయాలని కోరుతూ అభినందించారు.




# కొమ్మూరి ని విమర్శించే నైతిక హక్కు సిపిఎం నాయకులకు లేదు



చేర్యాల,జనవరి 4 అక్షిత ప్రతినిధి:

సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా గురువారం చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి నాయకులు మాట్లాడుతూ మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో సిపిఎం పార్టీ నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మీ పార్టీని ఎంతకు అమ్ముకున్నరో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.గత మూడు నాలుగు సంవత్సరాల నుండి జేఏసీ గా ఏర్పడి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చేసిన చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని కబ్జా చేసిన భూమిని చేర్యాల ప్రజలకు తిరిగి దక్కాలని లనే ఉద్దేశ్యంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రంలో నే ఎక్కడా జరగని విధంగా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పోరాటం చేయడంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముందుండి నడిపి 33 మంది పైన పోలీసులు అక్రమ కేసులు పెట్టిస్తే అందరం కూడా ఐక్యంగా ఉండి చేసిన పోరాటాన్ని మర్చిపోయి పనికి రాని పసలేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు, సీపీఎం పార్టీ విధానాలు నచ్చక కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో జీర్ణించుకోలేక సీపీఎం పార్టీ నాయకులు మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

సిపిఎం పార్టీ నాయకులు కాలక్షేపం చేసే బదులు కొమ్మూరి చేసిన ఆక్రమణలకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు ఉన్న సంభందిత అధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చు కదా అన్నారు. నామినేటెడ్ పోస్టులను అమ్ముకునే స్థితిలో మా కాంగ్రెస్ పార్టీకైనా మా నాయకుడికైనా లేదని, ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తానని చెప్పుకునే సిపిఎం నాయకుల్లారా గత బిఆర్ ఎస్ పార్టీ హయాంలో దళిత బంధు డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో గ్రామాల్లో పేద ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇచ్చేందుకు పోరాటం చేయండి. దానికి మా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుంది. ఇకపైన మా పార్టీ పైన మా నాయకుల పైన అసత్య ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లు కొమ్ము నర్సింగరావు,దాసరి కళావతి, కౌన్సిలర్ చెవిటి లింగం, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, సీనియర్ నాయకులు ఉడుముల భాస్కర్ రెడ్డి,మస్త్యాల యాదగిరి, మంజే మల్లేశం, కామిడీ జీవన్ రెడ్డి, సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, సనాది భాస్కర్, దాసరి శ్రీకాంత్, బుడిగే రమేష్, వెలుగుల రఘువీర్, బందెల మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి,తోళ్ల రాజేశ్వరి, వంగ జయ, తుమ్మ శ్రీను,ఎండీ ఖాజా,గద్దల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీర్చేందుకే ప్రజాపాలన





**చిన్నకోడూరు జనవరి 04 అక్షిత న్యూస్ :**

మండల పరిధిలోనీ మైలారం గ్రామ పంచాయతీ మరియు చిన్నకోడూరు మండల్ హెడ్ క్వాటర్ లో ప్రజా పాలన లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రాక్షస పాలనా నుండి విముక్తి చెంది, అసలైన ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ నెల రోజులు అవుతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేసారు గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా గ్రామ స్థాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే అప్లికేషన్ ఫారమ్స్ అందించి ప్రజా పాలనా ను అందించిన ఘనత మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ ప్రభుత్వనీకె దక్కుతుందన్నారు మరియు ప్రజల కష్టాలు తీర్చేందుకే ఈ ప్రజా పాలనా అని, అసలైన స్వతంత్ర తెలంగాణ ఇప్పుడే ఏర్పడిందని దీమా వ్యక్తం చేసారు అలాగే ఈ ప్రజా పాలనాతో ప్రజల్లో ప్రభుత్వం పై విశ్వాసం పెరిగిందన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్టం లో పదిహేను కు పైగా పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మొగిసస్తుందని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాములు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ నాయకులు గుడిమల్ల మల్లేశం,గౌరబెని స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని విమర్శించడం సరికాదు..!!

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్...!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజున పత్రికా విలేఖరుల సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని బచ్చన్నపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని అప్పటి ఎమ్మెల్యే కబ్జా చేసిన భూమిని చేర్యాల ప్రజలకు తిరిగి దక్కాలని పోరాటం చేసిన వ్యక్తి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. విద్యార్థుల చదువులకై తన సొంత భూములను హాస్టళ్లకు ఉచితంగా అందించిన వ్యక్తి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.తన సొంత డబ్బులతో ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎష్టమేంట్ తీసి, బీడు భూములకు సస్యశ్యామలమయ్యే విధంగా పోరాటం చేసి ప్రాజెక్టులు తీసుకొచ్చిన వ్యక్తి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పాలన ఎదుర్కొని పోరాటం చేయలేని మీరు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కావాలనే కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు మరోసారి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# నేడు అత్యాధునిక వసతులతో ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం లో ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాం.గత కొన్ని సంవత్సరాలుగా మీ అందరి సహకారంతో అత్యున్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ భారత్ బాబు కేసోజు తెలిపారు.నిన్న మీడీయాతో మాట్లాడుతూ ప్రపంచం అంతా కరోనాతో వణికి పోతున్న సమయంలో కూడా మా వంతుగా మా ప్రణాలు సైతం సైతం పణంగా పెట్టి ఎందరికో ప్రణాలు కాపాడాం అనే సంతృప్తి మిగిలింది.మీ మా మన ప్రశాంతి హాస్పిటల్ నూతన భవనం లో ప్రారంభించేందుకు సంతోషిస్తూమని తెలిపారు.మా హాస్పిటల్ లో అన్ని విభాగాలు కు చెందిన సీనియర్ వైద్యులు అందుబాటులో ఉన్నారని 24/7 సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.కార్డియాలజి విభాగంలో డాక్టర్ టి. హరిప్రసాద్.న్యూరో సర్జరీ డాక్టర్ వి.భాస్కర్.నెఫ్రాలజి విభాగంలో డాక్టర్ క్రిష్ణ ప్రసాద్.యూరాలజి విభాగంలో డాక్టర్ వి. జీవన్ కుమార్ .గ్యాస్ట్రో ఎంట్రలాజి విభాగంలో డాక్టర్ డాక్టర్ బి. గౌతమ్ వినయ్ .జనరల్ సర్జరీ విభాగంలో డాక్టర్ హేమంత్ పాటిబండ్ల.జనరల్ మెడిసిన్ లో డాక్టర్ భారత్ బాబు కేసోజు.ఆర్థోపెడిక్స్ విభాగంలో డాక్టర్ రాజ్ కుమార్ చింతపల్లి ఎంతో అనుభవం కలిగిన వైద్యులు వైద్యరంగంలో వస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.నేడు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటీ శ్రీనివాసరెడ్డి డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా నూతన బిల్డింగ్ లో హాస్పిటల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.



# గోపి గౌడ్ - మౌనికల వివాహానికి హాజరైనూతన వధూవరులను ఆశీర్వదించిన జంగిటి విద్యనాథ్...



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వేపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య గౌడ్ కుమారుడు గోపి గౌడ్ – మౌనిక ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, బచ్చన్నపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యనాథ్. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిద్దెలరమేష్, వార్డు సభ్యులు చల్ల సంతోష్ రెడ్డి, బండారిభాస్కర్ , నాయకులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, నరసింహ యాదవ్, రాజు యాదవ్, నరేష్ యాదవ్ ,సుండు రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి 6 గ్యారంటీ పథకాలు అందాలి

**అక్షితన్యూస్ ఘట్కేసర్ గురువారం 4**

ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం 6 గ్యారెంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం గురువారం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు అధికారులకు స్వీకరించారు ఈ కార్యక్రమాన్ని సందర్శించిన మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మరియు టిపిసిసి లీగల్ కార్యదర్శి పాలడుగు అమరేందర్ రెడ్డి వాళ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 పథకాల హామీ మేరకు అధికారంలోకి రాగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో వాటిని ప్రజలకు అందజేయుటకు ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అందజేస్తుందని, ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తుందని, కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజా సంక్షేమమే కోరుకుంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బండ్లగూడ నాగేష్ గౌడ్ చౌదరిగూడ వార్డు సభ్యుడు మంచాల సుధాకర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుర్జగుంట నరసింహా, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ శ్రావణ్ కుమార్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, పార్టీ నాయకులు బింగి రాజేందర్ గౌడ్, అనిల్ గౌడ్, ధనరాజ్, గౌతం నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు వినయ్ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి..



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి.ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడు, యువ నాయకుడు అయిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీర్వాదం, మీలాంటి గొప్ప వ్యక్తుల మద్దతు ఉంటే నియోజవర్గ అభివృద్ధి మరింత వేగవంతంగా. జరుగుతుందన్నారు. ఆనంతరం హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సభ్యులు కశ్మీర్ - కన్యాకుమారి వరకు దాదాపు 3800 కిలోమీటర్ల రైడ్ ను పూర్తి చేసుకున్న సంధర్భంగా కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి కౌన్సిలర్ సాయి యాదవ్ హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ఫౌండర్ రవీందర్ నందనూరి.కశ్మీర్ - కన్యాకుమారి టీమ్ మెంబెర్స్ వై.రవీందర్ రెడ్డి, సురేష్ బాబు.హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ కోర్ మెంబర్ భీమ్ సింగ్ సభ్యులు భాస్కర్, బాల్ రాజ్ యాదవ్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు...

# మల్లంపెట్ లో ఘనంగా.ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ పురపాలక పరది మల్లంపెట్ లోని 24 వార్డులో కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్. శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా. కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అమర్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, నరసింహ, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, నాయకులు కొటేశ్, ప్రశాంత్, నందు, కుమార్, శ్రీను, గోపాల్, రమేష్, మరియు యువకులు, తదితరులు పాల్గొన్నారు..




# ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం... ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీలో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ తన ఎమ్మెల్యే సిడిపి నిధులతో పాటు కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పది హేను లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన 104 సీసీ కెమెరాలను ఎస్బె సత్యం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావుతో కలిసి ఆరెకపూడి గాంధీ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆస్బె స్టాస్ కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అని ,స్ఫూర్తిదాయకం అని, ఇతర బస్తీ కాలనీ వాసులకు ఆదర్శముగా నిలిచారని ప్రభుత్వ విప్ గాంధీ కొనియాడారు.అవసరమైతే అదనపు కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి నా వంతు ఆర్థిక సహాయం చేస్తానని,దూర దృష్టి తో బస్తీలలో కూడా భద్రత, ప్రజల రక్షణ ధ్యేయంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని ,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుందని, నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఆస్బె స్టాస్ కాలనీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అబుల్,ఖయ్యుమ్, కృష్ణ, రఫీక్, హరిప్రసాద్, భగత్ సింగ్, సదాశివుడు ,పోశెట్టి గౌడ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రక్రియను సక్రమంగా కొనసాగేలా అధికారులు శ్రద్ధ చూపాలి...బండి రమేష్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ప్రజా పాలన ప్రక్రియను సక్రమంగా కొనసాగేలా అధికారులు కార్యకర్తలు శ్రద్ధ చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం ప్రజా పలన కార్యక్రమంలో భాగంగా బేగంపేట, అల్లాపూర్ డివిజన్లలో ఆయన పాల్గొని ప్రజ పాలన యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు సహకరిస్తున్నారా లేదా అని పలువురు మహిళలను అడిగి ఆరా తీశారు.అధికారులు సహకరించకపోతే తమకు నేరుగా ఫోన్ చేయాలని బండి రమేష్ మహిళలకు తెలిపారు. బేగంపేటలోని కొంతమంది భూదందాలు చేస్తున్నారని అదేవిధంగా కూల్చివేయిస్తున్నారని బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంతటి వారు అయినా సరే పేదల ఇల్లు కూల్చివేస్తే సహించేది లేని లేదని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. బెదిరింపులకు పాల్పడితే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. అల్లాపూర్ డివిజన్ లో ప్రజా పాలనలో ఇప్పటి వరకి



ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు వచ్చే విధంగా చూడాలని కిందిస్థాయి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగంపేట్ రమేష్, కోప్పి శెట్టి దినేష్ కుమార్, సతీష్ రెడ్డి,విట్టల్ రెడ్డి ,నరసింహ యాదవ్, సాంబశివరావు, నాగరాజ్, శ్రీధర్, అసద్, ప్రవీణ ,అజయ్,తోచర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి : జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. గురువారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో టౌన్ ప్లానింగ్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్%డ%హెల్త్ విభాగాలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యు ఎం సి కి సంబందించిన సమస్యలను పరిష్కరించడానికి వివిధ శాఖల సమన్వయం అవసరమని, బల్దియా వ్యాప్తం గా అనధికార నిర్మాణాలు జరగకుండా, రహదారులను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విస్తరణ క్రమంలో టి డి ఆర్ పెండింగులో ఉండకుండా చూడాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వ భవనాలకు సంబంధించిన పన్నుల వసూళ్లు, వీధి వ్యాపారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పోలీసు, ట్రాఫిక్ వారి సహకారం అవసరం అని, విద్యుత్ సరఫరా లో అవాంతరాలను నిరోధించడానికి ఎన్ పి డి సి ఎల్ వారి సహకారం తో ఇట్టి సమాచారం బల్దియా కు అందజేయడం వల్ల ప్రజల సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, వీధి వ్యాపారులు ట్రాఫిక్ పరంగా ఎదుర్కొనే సమస్యలకు మెప్మా వారి సహకారం తో త్వరితంగా పరిష్కరించ వచ్చని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, సి ఎం హెచ్ ఓ డా. రాజేష్, డి సి పి ప్రకాష్ రెడ్డి, ఏ సి పి లు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి,ఈ ఈ సంజయ్ కుమార్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

